



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

శనివారం 8 నవంబర్ 2025

పేజీలు 17



## వర్సిటీని వదిలిన బాధిత విద్యార్థినిలు

### డిస్కంటిన్యూగా టీసీలు ఇవ్వడం దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూలో తమకు భద్రత లేదని టీసీలు తీసుకుని ర్యాగింగ్‌కు గురైన పీజీ సైకాలజీ విభాగంలో నలుగురు విద్యార్థినిలు తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. యూనివర్సిటీలో సైకాలజీ విభాగధిపతి ప్రోత్సాహంతో సీనియర్లు జూనియర్ మహిళా విద్యార్థులను ర్యాగింగ్ చేసి వీడియోలు, ఫోటులు తీసిన ఘటన వర్సిటీలో కలకలం రేగింది. దీంతో బాధిత విద్యార్థినులు నలుగురు, వారి తల్లిదండ్రులుతో పాటు విద్యార్థి సంఘాలతో కలసి వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ ర్యాగింగ్ పాల్పడిన సీనియర్ విద్యార్థులను ప్రోత్సహించిన ప్రొఫెసర్ విశ్వనాథ్ రెడ్డిపై వర్సిటీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంతో ఆగ్రహించిన విద్యార్థులు తమకు వర్సిటీలో భద్రత లేదని గ్రహించి టీసీలు తీసుకుని ఇంటి బాటపట్టారు. మిగతా 2లో..



## అక్రమాలకు అడ్డాగా ప్రసూతి వైద్యశాల

ప్రమీలదేవి అక్రమాలపై కలెక్టర్ విచారణ జరపాలి

ఉద్యోగి సుధీర్‌ను విచారణ జరపాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అక్రమాలకు అడ్డగా మారిందని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ప్రాణాలను కాపాడాలని. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. వివరాలు 2లో

## జనంతో పనిలేదు నాకు ఆదాయమే లక్ష్యం..!




- వైసీపీ నేతలతోనే ఇప్పటికీ లోపాయి కారీ పరిచయాలు
- పవన్ కళ్యాణ్ క్లాస్ పీకినా మారని నేతల తీరు
- కీలక పదవులన్నీ ఒకే వర్గానికేనా
- తిరుపతిలో రోజు రోజుకు పెరిగి పోతున్న రౌడీయిజం
- బీసీ వర్గాలలో అసంతృప్తి

- కొత్త ముఖాలకే నామినేటెడ్ పదవులు
- కేసులు పెట్టించుకున్న కార్యకర్తలకు మొండి చెయ్యి
- వివాదాల సుడిగుండంలో వీర మహిళలు...
- నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చినా స్పందన లేదు
- భారీ మెజారిటీతో గెలిచినా.. బోల్తా పడుతున్న జనసేన పార్టీ..

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం తిరుపతి దేశంలో ఏ నియోజకవర్గంలోనూ లేనంత అవకాశం తిరుపతి నియోజకవర్గం ఏడు కొండలవాడి సన్నిధి ఉండడంతో ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తిరుపతి నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం ఆధిపత్యం పెరగడంతో ఇతర వర్గాలలో అసహనం బయలుదేరింది. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత టిడిపి బలిజ సామాజిక వర్గాన్ని ప్రోత్సహించింది. కాంగ్రెస్ పార్టీలో పెత్తనం చెలాయిస్తున్న రెడ్డి సామాజిక వర్గాన్ని దెబ్బ తీయాలన్న మిగతా 5లో..



## శ్రీవారి దర్శనానికి దళారులను నమ్మి మోసపోవద్దు

- ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఆన్‌లైన్‌లో అంగప్రదక్షిణం టోకెన్లు కేటాయింపు
- ఈ నెల 27వ తేదీన అమరావతిలోని ఎస్వీ ఆలయం విస్తరణ పనులు
- శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు
- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

2లో..

శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగప్రదక్షిణం టోకెన్ల జారీ కొరకు గతంలో ఉన్న డిప్ విధానం కాకుండా ఆన్‌లైన్‌లో ముందు వచ్చిన వారికి ముందు అను పద్ధతిలో వచ్చే ఫిబ్రవరి నుండి ఆన్‌ల్కైన్ కోటా విడుదల చేయనున్నట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు.



## సూర్య, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన ఆదిదంపతులు

వాహన సేవలో పెద్ద సంఖ్యలో భక్తులు

భక్తులకు అన్న ప్రసాద వితరణ

వివరాలు 8లో



# అక్రమాలకు అడ్డగా ప్రసూతి వైద్యశాల

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అక్రమాలకు అడ్డగా మారిందని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ప్రాణాలను కాపాడాలని. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో నిబంధన లకు విరుద్ధంగా గర్భిణీల వార్డు ప్రక్కన వంటావార్పు చేస్తున్నారని చెప్పారు. సిలిండర్లు పెట్టి వంట చేసి క్యాంటీన్లో లాగా వచ్చిన వారికి టీ, కాఫీలు, అల్పాహారాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. వంటావార్పు కోసం దాదాపు మూడు, నాలుగు సిలిండర్ లను వినియోగిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో అనధికారికంగా సుధీర్ అనే వ్యక్తి ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నాడని దీనికి ఎలాంటి అనుమతులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంటీన్ నిర్వహణపై ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఒ, నర్సింగ్ సూపరింటెండెంట్ ను ప్రశ్నిస్తే తమకు క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి ఏమీ తెలియదని చేతులు దులుపుకోవడం ఆవేదన కలిగించిందన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆస్పత్రి భవనం లోపల గర్భిణుల వార్డు పక్కన అనధికారికంగా ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న తమకు సంబంధం లేదని సూపరింటెండెంట్ దగ్గర నుంచి ఇతర అధి కారులు తప్పించుకోవాలని చూడటం దారుణం అన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రిలో మహిళలకు సకాలంలో వైద్యం అందించడానికి అందుబాటులో ఉండాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు ఆసుపత్రిలో ఉండకుండా విధులకు గైర్హాజర్ అవుతున్నారని సిబ్బంది ఆరోపిస్తున్నారని చెప్పారు. తాము చేయాల్సిన పనులను పీజీ డాక్టర్ చేత చేయిస్తున్నారని, ఇందుదుకోసం ఆసుపత్రిలో మూడవ అంతస్తును పీజీ లకు హాస్టల్ గా మార్చి వేశారని చెప్పారు. స్వయంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆసుపత్రిలో కన్నా మాధవనగర్ లోని తన సొంత క్లినిక్ దేవి నర్సింగ్ హోమ్ లో ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని దీనిపై ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించడం లేదని రోగులు వాపోతున్నారన్నారు. రెండేళ్ల ఆడిట్ ను కడపలో ఉన్న తమకు అనుకూలమైన యుడి సి సుదీర్ చేత చేయించడం పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. ఆసుపత్రి అభివ ద్ధి కమిటీ కి తెలియకుండా కొనుగోలు చేస్తున్నారని ఇందులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆసుపత్రి సిబ్బంది చేస్తున్న ఆరోపణలకు ఇప్పుడు జరిగిన ఆడిటింగ్ మధ్య సంబంధం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అవినీతి తిమింగిళం సుధీర్ ఎక్కడున్నా వెంటనే విచారణ జరిపి విధులన నుంచి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకట నర్సింహులు, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గౌడుగు చింత గోపి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

## వైభవంగా వందేమాతరం జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ రోజు శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయరాలు కె సుచరిత నేతృత్వంలో బీజేపీ నేతలు జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీపురం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థినుల చేత వందేమాతరం పూర్తి గీతాన్ని పాడించి, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతిజ్ఞ చేయించి, కరపత్రాలను స్వీకరించడం జరిగింది. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమానికి సంబంధించి ప్రత్యేక స్థాయిలో స్ఫూర్తినించిందని వక్తలు వెల్లడించారు. ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబర్ 7 వతేది బంకించంద్ర ఛటర్జీ రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుచరిత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యాయబృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



## వర్సిటీని వదిలిన బాధిత విద్యార్థినిలు

**డిస్మంటిన్యూగా టీసీలు ఇవ్వడం దారుణం**

ఈ సందర్భంగా బాధిత విద్యార్థినిలు మాట్లాడుతూ ఎస్వీయూలో ఇంత దారుణం జరుగుతున్నా అధికారులు సీరియస్‌గా పట్టించుకోకపోవడం దారుణమని మండి పడ్డారు. దీంతో తమకు ఇక్కడ భద్రతలేదని గ్రహించి టీసీలు కోరగా డిస్కొంటూన్యూగా ఇచ్చారని, ఇది దారుణం అని బోరని విలపించారు.

**ఇటువంటి పరిస్థితి ఎ యూనివర్సిటీలో జరగలేదు**

ఎస్వీయూలో ర్యాగింగ్ కు ప్రోత్సహించి మహిళా విద్యార్థులను గంటల తరబడి వేధనకు గురిచేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏ వర్సిటీలోనూ చూడలేదని, మహిళా విద్యార్థులకు భద్రతలేని వర్సిటీలో చదవలేమని, అందుకు టీసీ తీసుకుని వెళ్లిపోతున్నామని చెప్పారు. వర్సిటీ అధికారులు డిస్కంటిన్యూ అంటూ బాధిత విద్యార్థినులైన నలుగురికి టీసీలు అందజేశారు.

## బండి దేవన్నస్వామి ప్రతిష్ట కార్యక్రమంలో మాధవ రెడ్డి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి పంచాయతీ భీమ గాని పల్లి గ్రామంలో బండి దేవన్న స్వామివారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఏ.ఎం.సి వైస్ చైర్మన్ రమణ, జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్, మాజీ సర్పంచ్ రమణ, క్లస్టర్ కో ఇంచార్జ్ హరి, యూనిట్ కో ఇంచార్జ్ మణి, నారాయణ స్వామి, రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయలచెరువు మునక ప్రాంతాల ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలం రాయల చెరువుకు గండిపడి కళ్ళతూరు హరిజనవాడ , కళ్ళత్తూరు సెంటర్ మునిగిపోవడం జరిగింది. సంబంధిత పరిసరాల గ్రామాలు పశువులు, వాహనాలు, ఇల్లులు వరదల్లో కొట్టుకు పోవడం జరిగింది. వారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించి గ్రామ ప్రజలకు , రైతులకు ప్రభుత్వం క్షణమే సహాయం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ను కోరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సుధీర్ రెడ్డి ఐదు గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం తరపున అక్కడ ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు.

# గౌతమ్ రెడ్డిపై దాడి..ప్రజాస్వామ్యంపై దాడి..

### - జయకుమార్ రెడ్డి ఆగ్రహం



**తడ, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి కారుకు నిప్పు పెట్టిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది, ఈ ఘటనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న నాయకులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గౌతమ్ రెడ్డి వంటి ధైర్యవంతుడైన నాయకుడిపై దాడి చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం ఉన్నట్లే కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు, ప్రజల కోసం పోరాడే నాయకులను భయపెట్టే ప్రయత్నంగా ఈ దాడిని చూడాలని పిలుపునిచ్చారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై దాడులు పెరిగాయని, పోలీసులు ఇంకా నిందితుడిని పట్టుకోలేకపోవడం ఆందోళన కలిగిస్తోందని జయకుమార్ రెడ్డి విమర్శించారు, గౌతమ్ రెడ్డి కారుకు నిప్పు పెట్టిన ఘటనలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు, నాయకులపై జరిగే దాడులు రాజకీయాలను మసకబార్చే ప్రమాదం ఉందని, ప్రజాస్వామ్యం కాపాడాలంటే ఇటువంటి చర్యలను అందరూ ఖండించాలన్నారు, గౌతమ్ రెడ్డికి తక్షణం రక్షణ కల్పించాలని, ఈ ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసి నిందితుడికి కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు, గౌతమ్ రెడ్డి ధైర్యాన్ని మెచ్చుకున్న జయకుమార్ రెడ్డి, నిజం కోసం పోరాడే వారిని ఎవరూ ఆపలేరని అన్నారు, ప్రజలతో పాటు పార్టీ కార్యకర్తలు గౌతమ్ రెడ్డికి అండగా నిలుస్తారని స్పష్టం చేశారు, ప్రజాస్వామ్యాన్ని రక్షించే బాధ్యత అందరి మీద ఉందని జయకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బిఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పెనుమూరు గురప్ప

**తిరుపతి రూరల్:** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ మాయావతి ఆదేశాల మేరకు సెంటర్ కో-ఆర్డి నేటర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా రిటైర్డ్ జడ్జి పెనుమూరు గురప్పను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ప్రకటించారు. రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఎంపికైన గురప్పను తిరుపతి జిల్లా బిఎస్‌పి అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పేరాల జయచంద్ర కలిసి అభినందనలు తెలియజేశారు. గురప్ప నాయకత్వంలో బిఎస్‌పిని జిల్లాలో బలోపేతం చేస్తామని చెప్పారు.



## తాటిపర్తి వివాహ రిసెప్షన్‌లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తాటిపర్తి దశరథరెడ్డి కుమారుడు జీవన్ రెడ్డి, శేఖర్ రెడ్డి కుమార్తె పూజిత వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తులకు సౌకర్యాలు కల్పించమంటే తప్పేమిటి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో కార్తీక పౌర్ణమి రోజు భక్తులకు సౌకర్యాలు ముందస్తు చర్యలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆలయ ఈవో ని ప్రశ్నించారు. దానికి కూటమి నేతలు వానొస్తే నీరూ వస్తాయి . కరెంటు పోతుంది దానికి ఈవో ఏమి చేస్తాడు అని అడుగుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని వైయస్సార్ పార్టీ నాయకులు సాధన మొన్న రాయల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాన వస్తుందేమో అని ముందుగా అంచనా వేసి కార్తీక పౌర్ణమి కదా భక్తులు వస్తారేమో అని అర్ధనారీశ్వర స్వామి ఆలయం దగ్గర గంతలకు మట్టి తోలాలి. కరెంటు పోతే ఎలా భక్తులు ఇబ్బంది పడతారేమో అని సోమ అయినా ఒక జెనరేటర్ ఏర్పాటు చేయాలి. ఇది అధికారులు పని కాబట్టి రాజ్యాంగంలో కార్యనిర్వాహణాధికారి బాధ్యత అని తెలిపారు. అందుకే ఈ దుస్థితి ఈవో దీనికి వివరణ ఇవ్వాలి అలా కాకుండా అధికార పార్టీ నాయకులు ఈవో కు భక్తులకు సౌకర్యాలు కల్పించమని చెప్పాల్సింది పోయి ఆయన్ను వెనకేసుకుని రావడంలో ఆంతర్యం ఏమిటో శివయ్యకు తెలియాలని తెలిపారు.

## మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి పుట్టినరోజు జన్మదిన వేడుకలు

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యం మండలం పరిధిలోని మొగిలి వెంకటగ్రామం నందు స్థిర నివాసం గల మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇటు గ్రామస్తులతోనూ, ప్రజా ప్రతినిధులతోనూ, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులతోనూ, అభిమానుల మధ్య, కోలాహలముగా జన్మదిన వేడుకలను అంగరంగ వైభవముగా జరుపుకున్నారు. అక్కడికి విచ్చేసిన అందరూ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇక రెండవ శనివారం సెలవులు రద్దు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఇక నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు రెండవ శనివారం సెలవులు రద్దు చేసి పనిదినాలుగా ప్రకటిస్తున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాను కారణంగా గతంలో జిల్లాలో పాఠశాలలకు నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. దీంతో ఈ శనివారంతో పాటు డిసెంబర్ 13 వతేదీ, జనవరి 10వ తేదీ, ఫిబ్రవరి 14వ తేదీ పాఠశాలలు పనిచేస్తాయని తెలిపారు. ఉత్తర్వులను తక్షణం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.

## ఏరూరు గ్రామంలో దేవస్థానం భూముల వేలం పాట



చిల్లకూరు మేజర్‌న్యూస్: మండలం, ఏరూరు గ్రామంలో వెలసియున్నశ్రీ చెన్నకేశవ స్వామి ఆలయకి సంబంధించిన 25 ఎకరాల 25 సెంట్లు గాను 4లక్షల 88 వేల అదేవిధంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయంకి సంబంధించి 19 ఎకరాల 18 సెంట్లకి 3 లక్షల 99 వేల రూపాయలు శుక్రవారం బహిరంగ వేలంపాటలో లభించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉడత శ్రీనివాసులు ఈ.వో కె నవీన్ కుమార్ ఆలయ సిబ్బంది సురేందర్ రెడ్డి, నాయకులు నాగరాజు, పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఉడత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చిల్లకూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని తిక్కవరం గ్రామానికి చెందిన కాకుముడి సుధీర్ కుమార్తె తేజస్వినికి అందచేశారు. శుక్రవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకొని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి తిక్కవరం సర్పంచ్ ఓడూరు సతీష్ రెడ్డికి తెలియచేయగా తక్షణమే స్పందించి శాసన సభ్యులు డా. పాసిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 75000/వేల రూపాయలు చెక్కును కాకుముడి సుధీర్ - కౌసల్య కుటుంబ సభ్యులకు పాసిం సునీల్ కుమార్, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి ( మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు), ఓడూరు సతీష్ రెడ్డి , సర్పంచ్ తిక్కవరం అందచేశారు.



## చీమలపాడులో 695 ఎకరాల్లో రీ సర్వే పూర్తి



వాకాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చీమలపాడు గ్రామంలో శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు చీమలపాడు గ్రామంలోని వున్న 695 ఎకరాలు రీ సర్వే పూర్తి చేశామని తెలిపారు, గ్రామంలోని భూమికి సంబంధించిన పట్టాదారులు, ప్రభుత్వం ఇచ్చిన భూములు ఉన్నవారు అన్ని పక్కాగా రీ సర్వే పూర్తి చేశామని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు, ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వారం రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని డిటి మహమ్మద్ రఫీ తెలియజేశారు. పూర్తి చేసిన రీ సర్వే భూముల వివరాలను డిటి గ్రామసభలో బహిరంగంగా వివరించారు. టిడిపి నాయకుడు దయాకర్ మాట్లాడుతూ రీ సర్వే చేసిన భూములను పూర్తిస్థాయిలో పరిశీలించామని జరిగిన నాటినుండి ఇప్పటివరకు ఎలాంటి అభ్యంతరాలు తమ దృష్టికి రైతులు తీసుకురాలేదని తెలిపారు. ఈ రీ సర్వే కార్యక్రమంలో మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో హరిబాబు, విలేజ్ సర్వేయర్ మస్తానమ్మ, సర్పంచ్ సిద్ధపరెడ్డి లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లలో ఆలపించిన వందేమాతరం

గూడూరు, మేజర్‌న్యూస్: "వందేమాతరం గీతం" రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. శుక్రవారం ఉదయం డిఎస్పి గీతాకుమారి పోలీస్‌స్టేషన్‌ల లో జరిగిన కార్యక్రమాలను పర్యవేక్షించారు. చిల్లకూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్‌పి అక్కడి సిబ్బందితో కలిసి కార్యక్రమంలో గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఐ కిషోర్‌కుమార్ చిల్లకూరు ఎస్సై సురేష్‌బాబు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా గూడూరు పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయం, ఒకటి , రెండు పోలీస్‌స్టేషన్‌లలో కూడ కార్యక్రమం నిర్వహించారు.



## భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం...



తిరుపతి, మేజర్ న్యూస్: వందేమాతరం గేయం దేశవ్యాప్తంగా ఉన్న 140 కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిందని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. ఆమె స్వగృహం వద్ద శుక్రవారం వందేమాతరం గీతం కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ పతాకాన్ని గౌరవించుకుంటూ గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి బుల్లెట్ రమణ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, బీజే కృష్ణ యాదవ్, మునిశేఖర్ రాయల్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో రాజీ ప్రసక్తే లేదు : చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాశం

గూడూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు ప్రభుత్వం నుంచి సమృద్ధిగా వస్తున్నాయని తెలిపారు. పట్టణ కేంద్రం గూడూరులోనూ చాలా కాలంగా నిలిచి పోయిన పనులకు నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని అయితే సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటికే పట్టణంలో అమృత పథకంతోపాటు ఇతర నిధులతో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నట్లు పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ చికిత్స చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి విజ్ఞప్తులను తీసుకుని పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, పలగాటి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, జలీల్‌అహ్మద్, మోహన్‌రెడ్డి, మునిశేఖర్, కుమార్‌యాదవ్, పెనుబోలు జానకిరామిరెడ్డి, సతీష్‌రెడ్డి, యశ్వంత్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, ఇజ్రాయేల్‌కుమార్ అబ్దుల్‌రహీమ్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ శక్తి పీఠంలో శ్రీ స్వర్ణా కర్షణ భైరవ హోమం

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తిపీఠంలో శుక్రవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవస్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమంలో భాగంగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో దారిద్ర్య రుణ బాధలను తొలగించి స్వర్ణను, సిరిసంపదలను కలిగించే శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హోమముని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహంను పొందారు. అందరికీ అన్నదానం చేశారన్నారు.



## అయ్యప్పస్వామి ధ్వజ స్తంభం తోడుగుల మహా సంప్రోక్షణ



గూడూరు, మేజర్‌న్యూస్: గూడూరు లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దాతల సహకారంతో నిర్మించిన ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంసందర్భంగా శనివారం ఈ కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలిపారు. పాలిచర్లవారిపాలెం గామానికి చెందిన వరిదిరెడ్డి వెంకటశేషా రెడ్డి జ్ఞాపకార్థం కుమారులు నవీన్ కుమార్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి ధ్వజ స్తంభం తొడుగుల ఏర్పాటుకు రూ.5 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ధ్వజ స్తంభంనకు తొడుగులకు మహా సంప్రోక్షణ, అన్న ప్రసాదం, గ్రామోత్సవం, సాయంత్రం "" మహా పడిపూజా ""కార్యక్రమం పూలంగి సేవా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడి నిర్మాణంలో సహకరించిన దాతలు పరిసర ప్రాంత భక్తులు, దాతలు, చిన్నలు, పెద్దలు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కేజీబీవీ హై స్కూల్, జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన సదుస్సు



కుప్పం, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవా దినోత్సవం'2025 సందర్భంగా, కేజీబీవీ హై స్కూల్, జూనియర్ కాలేజీ నందు న్యాయ అవగాహన సదుస్సు కుప్పం మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వరుణ్ తేజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. నవంబర్ 9, 1995న అమల్లోకి వచ్చిన 1987 నాటి న్యాయ సేవల అధికారుల చట్టం ఆమోదం పొందినందుకు గౌరవసూచకంగా ఈ తేదీని నిర్ణయించారని, న్యాయం పొందడం అనేది సంపన్నులకు మాత్రమే కాకుండా, అణగారిన, పేద నేపథ్యాల నుండి వచ్చిన వారితో సహా అన్ని పౌరుల హక్కు అని హామీ ఇవ్వడంలో ఈ దినోత్సవాన్ని పాటించడం ఒక ముఖ్యమైన మైలురాయి అని చెప్పారు.అదే విధంగా విద్యార్థులకు పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కుప్పం పారా లీగల్ వాలంటీర్లు మహేష్, సెల్వం, కోర్ట్ సిబ్బంది రాజా, హరి, ఉపాధ్యాయులు స్వాతి, లలిత మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు



కోట, మేజర్‌న్యూస్: దంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు, చాణుక్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డెంటల్ సర్జన్ డాక్టర్ వి వేణుగోపాల్ తెలిపారు.శుక్రవారం కోట లోని ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ స్ జూనియర్ కళాశాలలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్ప వరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం.వి.రావు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఏ. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. నెల్లూరు పట్టణానికి చెందిన చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డెంటల్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ బి మోహన్ చంద్ర నెల్లూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో గురుకుల కళాశాలలోని 600 మంది విద్యార్థులకు దంతాలపట్ల అవగాహన కల్పించి అనం తరం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎం వీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ తాము కోరిన వెంటనే ఈ వైద్య శిబిరానికి సహకారం అందించిన వైద్యులకు కళాశాల ప్రిన్సిపాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. తమ ఫౌండేషన్ ప్రారంభం నాటి నుంచి డాక్టర్ వేణుగోపాల్ ఎన్నో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తమ ఫౌండేషన్‌కు పూర్తి సహకారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోట వెంకటాచలం, జన విజ్ఞాన వేదిక సభ్యులు పీవీ కృష్ణయ్య,కే వేణుగోపాల్,పి రాజేంద్రప్రసాద్, రమేష్, కళాశాల ఏ.ఎన్.ఎం. సుగుణ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్చువల్ విధానంలో పలు కంపెనీలకు శంకుస్థాపన

శాంతిపురం మేజర్ న్యూస్: కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శాంతిపురం, కుప్పం, గుడుపల్లె లలో అలీప్, మదర్ డైరీ, ఏస్, ఈ - రాయ్స్, శ్రీజ, ఆదిత్య బిర్లా మరియు ఎస్ వి ఎఫ్ సోయా కంపెనీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్చువల్ విధానంలో భూమి పూజ చేయనున్నారు అని ఎంపీడీవో ఈపీఎఫ్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీల ద్వారా 2,203.5 కోట్ల పెట్టుబడితో 22,000 మందికి ప్రత్యక్షంగా పరోక్షముగా ఉపాధి కలుగుతుంది. దీని ద్వారా జిల్లా మరియు నియోజకవర్గము లోని నిరుద్యోగ సమస్య పోయి, ఆర్థిక స్వాలంబన కలుగుతుంది.ఈ కార్యక్రమమును నేడు 08.11.2025 వ తేది మధ్యాహ్నం 2.00 గం,ల నుండి 5.00 గం,,ల మధ్య శాంతీపురం మండల కేంద్రములో గల ఆటో స్టాండు నందు మండల ప్రజలు సౌకర్యవంతము గా వీక్షించేందుకు వీలుగా పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారము చేయుటకు అదే విధంగా అన్ని పాఠశాలల్లో టివి ల ద్వారా ప్రత్యక్ష ప్రసారము చేయుటకు ఏర్పాట్లు చేయడమైనది అని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమము లో ముఖ్యమంత్రి (ఇంటరాక్షన్) (పరస్పర) కార్యక్రమమును ప్రత్యక్షముగా వీక్షించి తిలకించ వలసినదిగా ప్రజలను కోరారు.ఈ బృహత్తరమైన శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమమునకు మండలములోని అందరూ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి/గ్రామ స్థాయి అధికారులు, పుర ప్రజలు, స్వయం సహాయక సభ్యులు, ఉపాధి హామీ కూలీలు ఈ కార్యక్రమమునకు తప్పక హాజరు కావలసినది ఎంపీడీవో తెలిపారు.



## చిత్తూరు ఎమ్మెల్యే, కలెక్టర్‌ని కలసిన జాప్ సభ్యులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ వారి స్వగృహంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి ఫైరోజ్ బాషా, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, కరుణాకర్, జ్ఞాన ప్రకాష్‌లు జాప్ మహాసభలు విజవంతంగా పూర్తి అయినా సందర్భంగా శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలసి వారిని దుశ్యాలువతో సన్మానించారు. అనంతరం జాప్ యూనియన్ మహాసభల జ్ఞాపిక ను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ని కలసి జాప్ యూనియన్ కమిటీ సభ్యులతో కలసి వారిని సన్మానించారు. అనంతరం జాప్ యూనియన్ మహాసభల జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ సభ్యులను అభినందించారు. యూనియన్ ఆధ్వర్యంలో తమ సహాయ సహకారాలు తప్పకుండ ఉంటాయని తెలియజేసారు.



## నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తా

### రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్
### అట్టహాసంగా పీఏసీఎస్ అధ్యక్షులు ప్రమాణ స్వీకారోత్సవం





**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తానని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు. కార్వేటినగరంలో సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్‌విండో అధ్యక్షులు మాదిరాజు జనార్ధన్‌రాజు ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చేస్తామన్నారు. 1000 ఎకరాల లో 1000 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. గత 40సంవత్సరాలుగా టిడిపిలో ఉంటూ పార్టీకి సేవచేశారన్నారు. దీనిని గుర్తించి సింగిల్ విండో అధ్యక్షులుగా చేశారన్నారు. కేసులు పెట్టి భయపెట్టిన భయపడలేదన్నారు. జిల్లాలోని కార్వేటినగరం సొసైటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాల ఆదుకుందన్నారు. చెరుకు గిట్టుబాటు ధర రూ.5వేలు అందేల సీఎం దృష్టి తీసుకుపోయి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దగ్గర వెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 30సంవత్సరాల తర్వాత నియోజకవర్గంలో నన్ను నమ్మి ఎమ్మెల్యే గెలిచి మీ అందరికీ మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘంలో రైతులకు క్రాప్ లోన్లు, గోల్డ్‌లోన్, ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విశాఖ పట్నంలో 1,27కోట్లతో పరిశ్రమ తెప్పించడం గొప్ప విషయమన్నారు. దీంతో యువత ఉపాధి అవకాశాలు ముందుంటుందన్నారు. అనంతరం సింగిల్ విండో అధ్యక్షుని, సభ్యులను ప్రమాణస్వీకారం చేయించి అనంతరం తమ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్వేటినగరం వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన మండలపార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు డైరెక్టర్ నగలపాటి నాగేశ్వరరాజు, చంగ్రాయ్ యాదవ్, రుద్రప్పనాయుడు, రవియాదవ్, ఇందిరా తిరుమలనాద్,, రాజశేఖర్, రవికుమార్, మాదిరాజు మురళీకృష్ణ, మాదిరాజు విజయ్‌కుమార్, అభిమానులు సీఈఓ దుశాంత్ మండలస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఘనంగా జనార్దన్ రాజును సన్మానించారు. సీఐ హనుమంతప్ప, ఎస్సై నాగరాజ్‌నాయక్ ఏర్పాటు చేశారు.

## జాతీయ గీతానికి 150 ఏళ్లు... గీతాలాపనలో ఎస్వీయూ అధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వందేమాతరం జాతీయగీతం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని ఎస్వీయూ విసి ప్రొఫెసర్ నర్సింగరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం గీతాలపన చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా శుక్రవారం ఎస్వీయూలో ఉపకులపతి ఆచార్య నరసింగరావు, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆధ్వర్యంలో పరిపాలనా భవనం వద్ద విశ్వవిద్యాలయం ఉద్యోగులు గేయాలాపన చేశారు. విశ్వవిద్యాలయం ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని అందరూ ఆలపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రతి విభాగంలో విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతరం గేయాలాపన చేశారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ లక్ష్యం





### రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజలసమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క లక్ష్యమని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం వద్ద సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సుగుణమ్మకు అందజేశారు. మొత్తం 60 అర్జీలు వచ్చాయని, ఇంటిస్థలాలకోసం, పెన్షన్‌ల కోసం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం, స్మశానం కోసం అర్జీలు వచ్చాయన్నారు. ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన మంచినీళ్లగుంటను భావితరాలకు తెలిసేలా అన్నివిధాలుగా అభివృద్ధి చేసి పరిశుభ్రతతో మంచి నీళ్ళను ప్రజలకు అందించాలని కార్పొరేటర్ నరసింహ కోరారు. నీటి ఆధారంగా చుట్టుపక్కల అనేక ప్రాంతాల డివిజన్లో వారీగా 25, 23, 24, 28, 30, 32, 36, 37 వార్డుల ప్రజలకు బోర్లు ద్వారా సమృద్ధిగా నీరు లభించేదన్నారు. అయితే ఈ నీటిగుంట దాదాపు 15 సంవత్సరాల నుండి భూగర్భ డ్రైనేజీ, స్విమ్స్, బర్డ్, రుయా ఆసుపత్రి, పద్మావతి మెడికల్ కాలేజీతో సహా సరైన డ్రైనేజీ లేక పురాతన సెప్టిక్ ట్యాంకులు వినియోగించడం వల్ల పెనుప్రమాదం జరిగిందని, మంచినీళ్ల గుంటలో వ్యర్థాలను తొలగించి ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, తాము కూడా ప్రతివారం తమ స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజలు విశేషసంఖ్యలో పాల్గొని సమస్యలను విన్నవిస్తున్నారన్నారు. సమస్యలపరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పురమాయించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో తిరుపతినియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టిడిపి బీసీ నేత బీజే, కృష్ణయాదవ్, టిడిపి నేతలు ఊట్ల సురేంద్ర నాయుడు, కంకణాల రజనీకాంత్ నాయుడు, మునిశేఖర్ రాయల్, సూర్యకుమారి, హేమావతి, రేవతి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని వివిధగ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే స్వయంగా అర్జీదారులతో మాట్లాడి, వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ప్రజల అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ప్రజల నుంచి ఎక్కువగా రెవిన్యూ, భూ సమస్యలు వస్తున్నాయని వీటిపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 42అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శిరీష, తహాశీల్దారు శ్రీనివాసులు, పీఆర్ ఏఈ ప్రసాద్ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, ట్రాన్స్‌కో ఏఈ శివకుమార్, ఏపీఎం సుధారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# జనంతో పనిలేదు నాకు... ఆదాయమే లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి)



ఉద్దేశ్యంతో బలిజ నేతలకు టిక్కెట్ ఇవ్వడం ప్రారంభించారు. 1983లో ఎన్టీఆర్ గుడివాడతో పాటు తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే ఆయన గుడివాడను ఎమ్మెల్యే ఖరారు చేసుకొని తిరుపతి నియోజకవర్గంను వదులుకున్నారు, ఈ తిరుపతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడం ఒక బృహత్తర అవకాశం. దేశ రాజకీయాలను కూడా శాసించేలా పార్టీ కూడా బలమైన రాజకీయ శక్తిగా ఎదగడానికి ఇక్కడున్నంత అవకాశం మరి ఎక్కడా లేదు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన తిరుపతి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ కలిగిన రాజకీయ పార్టీలు తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలే. బిజెపి కాంగ్రెస్ వామపక్షాలు ఇతర పార్టీలు ఉన్నప్పటికీ అందులో ఉన్న నాయకత్వం కార్యకర్తల బలం అంతంత మాత్రమే. ఇక ఎన్నికల ముందు వరకు చెప్పాలంటే జనసేన పార్టీ పరిస్థితి కూడా ఓ పదిమంది చోటామోటా నాయకులు 50 మంది కార్యకర్తలు తప్ప పెద్దగా కనిపించే ముఖాలు లేకపోయారు. ఒకటి రెండు సార్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని దక్కించుకున్నప్పటికీ ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి తిరుపతి నియోజకవర్గం పెట్టిన కంచుకోటలా ఉంటోంది. ఈ నియోజకవర్గం ప్రాధాన్యత తెలిసింది కాబట్టే మెగాస్టార్ చిరంజీవి ఇంకా ఎందరో ప్రముఖులు సైతం ఇక్కడి నుండి పోటీ చేసి తిరుగులేని విజయాన్ని సాధించారు. అదే విధంగా గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి పొత్తుల్లో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ సీటు ఊహించని విధంగా భారీ మెజారిటీతో 63 వేల ఓట్ల మెజారిటీతో ఆరణి శ్రీనివాసులను గెలిపించారు. అయితే ఇంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గంలో నే టికి కూడా పార్టీ బలోపేతానికి ఏ మాత్రం అడుగు ముందుకు వేయడం లేదు. సభ్యత్వ నమోదు కాదు కదా కనీసం ఓట్లు వేసి గెలిపించిన జనం వద్దకు కూడా ఎమ్మెల్యే వెళ్లడం లేదు. పోనీ తన వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు పట్ల అయినా సానుకూలంగా స్పందిస్తారా అనుకుంటే అది కూడా పొరపాటే.. సామాన్య ప్రజలు కాదు కాంట్రాక్టర్లు కానీ కార్యకర్తలు కానీ నాయకులు కానీ అధికారులు కానీ ఎవరైనా సరే ఆయన వద్దకు సమస్య తీసుకెళ్తే అందులో తనకు ఏమైనా ప్రయోజనం ఉందా లేదా తనకు ఏమైనా లాభం వస్తుందా అని మాత్రమే ఆలోచిస్తారు. ఇంకా ఓపెన్‌గా చెప్పాలంటే నేను ఎన్నికల్లో 100 కోట్లు ఖర్చు పెట్టాను. అది తిరిగి రాబట్టుకోవాలంటే ఇవన్నీ చేయక తప్పదు కదా అంటూ పనుల కోసం తన వద్దకు వచ్చే వారి నుంచి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన నియోజకవర్గంలో ఏకార్యక్రమం జరిగినా వెళ్లరు. అక్కడికి వెళ్లాలంటే తనకు ఏదైనా ఉపయోగం ఉండాలి అని భావిస్తారు. చివరకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా తిరుపతి ఎమ్మెల్యే హాజరవడానికి ఇష్టపడరు. జిల్లాలోని భారీ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టు పనులు అన్ని తనకే దక్కాలని అధికారులకు ముందే చెప్పేస్తా రు. ఇటీవలే పలమనేరు హైవే సంబంధించిన 72కోట్ల విలువైన రోడ్డు పనులు ఈయనకు సంబం ధించిన సంస్థకే కట్టబెట్టినట్లు తెలిసింది. అంతేకాకుండా పార్టీలో కిందిస్థాయి నామినేటెడ్ పదవుల కోసం అర్రులు చేస్తున్న కార్యకర్తల వద్ద కూడా అంతో ఇంతో ఆశించనిదే సిఫార్సులు చేయడం లేదని జనసేన కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ద్వితీయస్థాయి నామినేటెడ్ పోస్టులు అన్ని పార్టీలోకి కొత్తగా వచ్చిన కార్యకర్తలకి అప్పజెప్పారని సీనియర్ కార్యకర్తలు మండిపడుతున్నారు. పార్టీ కోసం అధికారంలోకి రాకముందు కొన్నేళ్లుగా లాఠీ దెబ్బలు తిని, పోలీసు కేసులు పెట్టించుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ పార్టీ ఉనికిని నిలబెట్టిన నాయకులు, కార్యకర్తలకు నేడు మొండి చెయ్యే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో తొలి నుంచి కష్టపడిన నాయకులను కార్యకర్తలను కనీసం ప్రాధాన్యతఇవ్వకపోగా పైగా వారిపై అధిష్టానానికి తప్పుడు ఫిర్యాదులు చేస్తూ స్వయంగా ఎమ్మెల్యే వర్గమే ఇబ్బంది పెడుతుండడాన్ని కొంతమంది నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. పార్టీని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా ఉన్న డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర హస్త కళల చైర్మన్గా నియమించబడగా, శ్రీకాళహస్తిలో ఆలయ చైర్మన్ పదవిని అక్కడి ప్రముఖులందరూ ఆశించగా అందరినీ కాదని కొట్టే సాయి ప్రసాద్‌కు కట్టబెట్టారు. గతంలో అక్కడిసర్కిల్ఇన్స్పెక్టర్ అంజయ్య యాదవ్ వద్ద దెబ్బలు తిని పబ్లిసిటీ అయిన జనసేన కార్యకర్త కొట్టే సాయిప్రసాద్ ఈ పదవిలో కూర్చోగా.. తిరుపతిలో పగడాలమురళి అనేకార్యకర్తకు అదే కాళహస్తి ఆలయంలో బోర్డుసభ్యుడిగా అవకాశం ఇచ్చారు. తిరుపతి గంగమ్మ గుడి ఆలయ చైర్మన్‌గా ఆశించిన జనసేన పార్టీ నాయకుడు మధుబాబుకు మొండి చేయి చూపించారు. గంగమ్మ ఆలయంలో బోర్డు సభ్యులుగా జనసేన తరపున ఎన్నికైన వారంతా కొత్తగా పార్టీలోకి అడుగుపెట్టిన వారే. పైగా గంగమ్మగుడి ఆలయ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన మహేష్‌యాదవ్ అనే వ్యక్తికి అవకాశం కల్పించారు. వాస్తవానికి అతను తెలుగుదేశం పార్టీ అయినా ఎమ్మెల్యేగా ఆరని శ్రీనివాసులు వద్దనే నమ్మకమైన వ్యక్తిగా ఉండడంతో ఈ పదవి దక్కిందనేది అందరికీ తెలిసిన బహిరంగ సత్యం. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఉంటూ మహేష్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినప్పటికీ ఆరని శ్రీనివాసులు మహేష్ యాదవ్‌ను ఆ పదవిలో కూర్చోబెట్టడం పార్టీ వర్గాలకు షాక్ ఇచ్చినట్లు అయింది. అయితే తొలినాళ్ల నుండి అధికారంలోకి రావడానికి పార్టీ ఉనికి కోసం కార్యక్రమాలు చేసి కేసులు పెట్టించుకుని వ్యక్తిగతంగా అప్పటి ప్రభుత్వం నుండి అనేక ఇబ్బందులు పడిన వారినంతా ఇప్పుడు పూర్తిగా విస్మరించడం కారణంగా పార్టీ ఒక విధంగా బలహీన పడుతోందని చెప్పక తప్పదు. ఇందులో ప్రధానంగా తిరుపతి చిత్తూరు జిల్లాలో ప్రముఖంగా వినిపించిన జనసేననాయకుడు పేరు కిరణ్ రాయల్. అధికారంలో ఉన్న లేకపోయినా కిరణ్ రాయల్ పార్టీ ఉనికిని అనేక విధాలుగా చాటుకుంటూ వచ్చారు. పవన్ కళ్యాణ్‌పై ఈగ వాలనివ్వకుండా ఎంతటి వారినైనా విమర్శల ధాటితో పోరాడుతూ వచ్చారు. ఒక దశలో తిరుపతికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన పేరు తెరపైకి వచ్చింది. అయితే ఆర్థిక అంశాలను పరిగణలోకి తీసుకొని పార్టీఅధిష్టానం చిత్తూరులో ఉన్న ఆరణి శ్రీనివాసులు తిరుపతి టికెట్టు ఇచ్చింది. ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడంలో ఇతర రాజకీయపార్టీలు ప్రజలతోపాటు కిరణ్ రాయల్ పాత్ర కూడా ఉందని అప్పట్లో అనుమానించారు. జనసేన పార్టీలో కీలకంగా ఉన్న కిరణ్‌రాయల్‌ను ఇటీవల ఒక మహిళ చేసిన ఆరోపణలపై పక్కన పెట్టారు. దీనికి తోడు ఎన్నికల్లో తనకు సహకరించకుండా వ్యతిరేకంగా పని చేశారనే కారణంతో కిరణ్ రాయల్‌ను స్వయంగా ప్రస్తుత ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పార్టీకి కూడా దూరం పెట్టేలా పావులు కదిపారని కార్యకర్తల సమాచారం. తిరుపతి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఉన్న రాజారెడ్డి తిరుపతి ఎమ్మెల్యేతోనే ఉంటూ ఆయన కార్యక్రమాలులో పాలుపంచుకుంటూ నమ్మకంగా ఉన్నప్పటికీ ఎటువంటి నామినేటెడ్ పదవి ఇవ్వకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారితీసింది. క్లిష్ట పరిస్థితులలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉనికిని చాటిన వర్గాన్ని కావాలనే పక్కన పెట్టడంలో ఎమ్మెల్యే పంచన చేరిన పట్టణ అధ్యక్షుడు పాత్ర కూడా ఉందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే జనసేనకు పట్టుకొమ్మలాంటి వీర మహిళలు ఆకేపాటి సుభాషిణి ఆధ్వర్యంలో పదిమంది తొలి నుంచి పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించడం, అధికారంలోకి రాకముందు కూడా పార్టీ ఉనికిని అన్ని విధాలుగా చాటారు. ఒక దశలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరును ఎండగడుతూ తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆయనకు చీరసారే బొట్టుసారె అందించి జగన్‌పై బహిరంగంగా విరుచుకుపడి విమర్శలు చేసి పోలీస్ కేసులు పెట్టించుకున్నారు. పోలీసులు వీర మహిళలను అరెస్టు చేసి అర్ధరాత్రి జైల్లో పెట్టించారు. పార్టీ అధిష్టానం పిలుపు ఇచ్చిన ఇవ్వకపోయినా.. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన జనసేన వీర మహిళలు ఇప్పుడు ఎటువంటి నామినేటెడ్ పదవులు దక్కకుండా, పార్టీలో కనీస ప్రాధాన్యత లేకుండా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీరుపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పరిస్థితిపై నివేదికలు తెప్పించుకుంటున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తరచూ తన ఎమ్మెల్యేల తీరుపై హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ధోరణిపై ఇప్పటికే రెండుసార్లు పిలిపించుకుని మరి క్లాస్ పీకారు. అయినా ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదు. భవిష్యత్తులో తిరుపతిలో జనసేన జెండా కనిపిస్తుందో లేదో అనే అనుమానం కూడా కలుగుతుంది. ఈ మధ్యకాలంలో శ్రీకాళహస్తిలో ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా తిరుపతిలోని జనసేన పార్టీ వ్యవహార శైలిపై తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారని తెలిసింది. మరికొందరు ఆర్థిక లావాదేవీలలో ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకొని, వివాదాలు సెటిల్మెంట్లు చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని, దీనిపై తన వద్ద పూర్తిస్థాయి నివేదిక ఉందని మంత్రి తెలిపాను. ఇలాంటి వారిని పార్టీ ఉపేక్షించ పోదని ఇందుకు ఉదాహరణ శ్రీకాళహస్తిలో వినుత ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఉదాహరించారు. అలాగే నాయకులకు ఉద్దేశించి కూడా మాట్లాడుతూ మనమే ఎప్పటికీ నాయకులుగా చలామణి అవ్వాలని కోరుకోవడం ఆదిపత్యాన్ని చూపించడం కరెక్ట్ కాదని అంటూ కార్యకర్తలుగా కష్టపడే వాళ్ళని కూడా నాయకులుగా ఎదిగే అవకాశం ఇవ్వాలని స్పష్టతనిచ్చారు మంత్రి. కింది స్థాయి కార్యకర్తల బలం పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఉన్న కార్యకర్తలను కూడా సమన్వయంతో పార్టీలో కీలకంగా వ్యవహరించేలా తీర్చిదిద్దాలని నాదెండ్ల మనోహర్ సూచించారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పార్టీకి ఏమాత్రం ఉపయోగపడకుండా పార్టీని అభివృద్ధి పరచకుండా, కేవలం వ్యాపార దృక్పథంతో వ్యవహరించడం, జనాల్లోకి వెళ్ళకపోవడం, పార్టీలో ద్వితీయశ్రేణి నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, వైసీపీలో నుంచి వచ్చిన వారిని దగ్గర చేర్చుకొని వారికి పనులు చేసి పెట్టడం, వైసీపీ నేతలతోనే ఇప్పటికీ లోపాయి కారీ పరిచయాలు కొనసాగించడం చేస్తున్నారని పార్టీలోని వర్గం ఆరోపిస్తోంది. టిటిడి పై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే కనీసం ఎదురుకోకపోవడం ఇలాంటి అనుమానాలకు తావిస్తోంది. తదితర పరిస్థితుల కారణంగా జనసేన పార్టీకి తిరుపతిలో పరపతి పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే మళ్లీ ఈసారి జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ పరిస్థితి తిరుపతి నియోజకవర్గంలో పూర్తిగా గల్లంతు అయినా ఆశ్చర్య పోయే పనిలేదు.

## ఎంజి ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన ఎస్పీ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడను ప్రతిరోజు ఆడటం వలన మంచి ఆరోగ్యం పొందవచ్చునని ఎస్పీ సుబ్బరాయుడు తెలియజేశారు. తిరుపతి నగరంలోని తిమ్మినాయుడు పాలెం కాటన్‌మిల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఎంజి ఇండోర్ స్టేడియంకు ఎస్పీ సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఎంజి ఇండోర్ స్టేడియం యాజమాన్యం వెంకటేష్ మహేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఎంచుకొని అందులో శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఆసక్తిని గమనించి శిక్షణ ఇప్పించాలన్నారు. అలాగే పిల్లలు పెద్దలు వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడను ఎంచుకొని ప్రతిరోజు ఆడడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఆర్.ఆర్.యాదవ్ చిరంజీవి యాదవ్ చంద్ర యాదవ్. వెంకీ ఇండోర్ స్టేడియం నిర్వాహకులు పాల్గొన్నారు.



## రక్తదానం మహా ప్రాణదానం : కలెక్టర్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం విజయం విద్యాసంస్థల






యాజమాన్యం ఆధ్వర్యంలో సర్దార్‌వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం వందేమాతరంగీతం 150 సంవత్స రాలు పూర్తైన సందర్భంగా జీడీ నెల్లూరు మండలం, సుందరాజపురం ఠానా చెక్‌పోస్ట్ దగ్గరలో ఉన్న విజయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ఆవర ణంలో శుక్రవారం ఉదయం 10గంటలకు మెగా స్వచ్ఛంద రక్తదాన కార్యక్ర మం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిపాలనా అధికారి సుమిత్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఒక మనిషికి ప్రాణదానం చేసిన వారవుతారని ప్రస్తుత సమాజంలో వివిధ రకాల జబ్బులు, ప్రమాదాలు గురవుతున్న వారికి రక్తం ఎంతో అవస రం అవుతుంది. కావున విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని, ఉన్నత విలువలు, భావాలతో జీవనం సాగిస్తూ సమాజ హితం కోరి సేవాభావంతో ముందుకెళ్లాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సమాజసేవలో భాగస్వాములు కావాలని తెలియజేస్తూ విజయం విద్యాసంస్థల అధినేతలు సమాజ సేవలో భాగస్వాములై స్వచ్ఛంద రక్తదాన శిబిరాలతో పాటు అనేక సమాజ సేవా కార్యక్రమలలో భాగస్వాము లు కావడం అభినందనీయమని తెలిపిరి. రాష్ట్రంలోనే ఉత్తమ సేవలనందిం చిన విద్య సంస్థగా సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డును రాష్ట్ర గవర్నర్ ద్వారా పొందడం కలెక్టర్ గుర్తు చేసారు. జీడి నెల్లూరు నియోజ కవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ విఎం థామస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే సేవా తత్పరత, నాయకత్వ లక్షణాలతో ఉన్నత స్థితికి ఎదగాలని చెడు అలవాట్లకు గురికాకుండా ఆరోగ్యవంతమైన సమ సమాజం కొరకుకృషి చేయాలన్నారు. విజయం విద్యాసంస్థలు వారు 32సార్లు మెగా స్వచ్ఛంద రక్తదానశిబిరాలు నిర్వహించి సమాజంలో ఎంతోమందికి ప్రాణదానం చేసిన వారైనారని విద్యాసంస్థల అధినేతలను, విద్యార్థులను అభినందించారు. ఈ మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో డిగ్రీ, ఎంబీఏ, మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇందులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లా శాఖ చైర్మన్ రమేష్ బాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు విజయం విద్యాసంస్థల అధినేతలు తేజో మూర్తి, శైలజ కళాశాలల ఏఓ రాజగోపాల నాయుడు, విజయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జయంత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దేవేంద్రన్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 240 యూనిట్ బ్లడ్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు శాఖ వారు ఎన్టీఆర్ ట్రస్ట్ తిరుపతి వారు రక్త యూనిట్లను సేకరించారు.

## మహనీయుల చరిత్ర ఆదర్శంగా తీసుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని, విద్యలో దేశ ఖ్యాతిని పెంపొందించేందుకు కృషి చేయాలని గీతం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. వందే మాతరం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధాని పిలుపు మేరకు శుక్రవారం భవాని నగర్ లోని గీతం చిన్నారులు వందేమాతరం గేయాన్ని పుర వీధులలో ఆలపిస్తూ, భారతమాత, బంకించంద్ర ఛటర్జీ వేషధారణలో, సంస్కృతంలో రచించబడిన గేయానికి తెలుగు, ఆంగ్లంలో అనువాదం చేసిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ తమ దేశభక్తిని చాటుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చిరు హృదయాలలో దేశభక్తి పెరగాలని, గీతం విద్యా బోధనతో సామాజిక అంశాలకు ప్రాముఖ్యతనిస్తూ తమ పాఠశాల సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నామన్నారు. బంకించంద్రఛటర్జీ రచించిన వందేమాతరం గేయ సారాంశాన్ని తెలుగు, ఆంగ్లంలో ప్రచురించడానికి దోహదం చేసిన చైర్-పర్సన్ పాలడుగు విజయ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కార్యక్రమంను శుక్రవారం క్యాన్సర్ నివారణపై అవగాహన స్లొగన్స్ చెపుతూ తవణంపల్లె పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మన జాతీయ గీతం అయినటువంటి " వందేమాతరం" గీతం రచించి ఇప్పటికి 150 సంవత్సరాల అయినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు పురవీధులలో ఈ గీతాన్ని ఆలాపించడమైడీ. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన వేలు, డాక్టర్ కేశవనారాయణ సిహెచ్ఓ జ్ఞాన శేఖర్, ఆరోగ్య పర్య వెక్షకులు రెడ్డెమ్మ, నిర్మలమ్మ ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యం, సీను ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

## కే సి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాయనూరు గ్రామంలో శుక్రవారం కుప్పం కేసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరంను నిర్వహించారు. కుప్పం పట్టణంలోని కమతమూరు రోడ్డులో ఉన్న కే సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో కుప్పం మండలం నాయనూరు గ్రామం నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పంటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి..ఏ విధంగా పళ్ళు సుబ్రంగా ఉంచుకోవాలో వారికి వివరించి, వారికి ఉచితంగా పేస్ట్,బ్రష్ కిట్ లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద రాయల చెరువు గండితో అపార నష్టం మూగ జీవాలు వరదలో చిక్కుకొని మృతిచెందాయి

**– వరద బాధితులకు తక్షణ సాయం అందించాలి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం**

**– కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం ముంపు గ్రామాల్లో పర్యటన.**

**కేవీబీ పురం మేజర్ న్యూస్:** మండలం లోని పాత పాలెంలోని పెద్ద రాయల చెరువుకు గండి పడటంతో అపార ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వివరించారు. గురువారం ఉదయం పెద్ద రాయల చెరువుకు గండి పడటంతో కలత్తూరు గ్రామం, హరిజనవాడ, ఎస్ ఎల్ పురంతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాల్లో వరద నీరు పోటెత్తి జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్, ఎస్పీల తో పాటు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయడంతో పాటు కళతూరు ముంపు ప్రాంతానికి చేరుకొని బాధితులకు అండగా ఉంటూ సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు బరోసా కల్పిస్తూ అధికారులతో కలిసి బాధిత కుటుంబాలకు తక్షణ సాయం గా బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వెనువెంటనే ముంపు గ్రామాలకు చేరుకున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఆర్డీఓ భాను ప్రకాష్ లతో కలిసి పర్యటించి ముంపు వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాన్ని వారికి వివరించి బాధితులను ఆదుకోవాలని కోరారు. సాయంత్రం కళతూరు గ్రామానికి



చేరుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు ప్రకృతి విపత్తు (చెరువుకు గండి) ఏర్పడ్డ తీరు, వరద నీటిలో మూగ జీవాలు చిక్కుకొని మరణించిన సంఘటనను, హఠాత్తుగా గ్రామాల్లో భారీ వరద రావడం వల్ల కలిగిన ఆస్తి నష్టాన్ని ఎమ్మెల్యే క్షుణ్ణంగా వివరించారు. ప్రకృతి విపత్తు వల్ల కలిగిన ఈ భారీ ఆస్తి, ప్రాణ నష్టానికి ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టరు కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్లు సైతం జరిగిన విపత్తును ప్రత్యక్షంగా చూడటంతో ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తక్షణ నివారణ చర్యలపై వెంటనే దృష్టి సారించాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## తిరుపతిలో నూతన నవోదయ విద్యాలయ ఏర్పాటు : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి పార్లమెంట్ పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనకు తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి లేఖకు కేంద్ర విద్యా శాఖ నుండి సానుకూల స్పందన లభించింది. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి పంపిన లేఖలో ఎంపీ ప్రతిపాదనను గుర్తిస్తూ, నవోదయ విద్యాలయ సమితితో చర్చించి విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం, ఒక జిల్లాలో ఇప్పటికే నవోదయ విద్యాలయ ఉన్నచోట కొత్తగా స్థాపించడం సాధ్యం కాదని మంత్రి పేర్కొన్నారు. అయితే 1986-87లోనే తిరుపతి పార్లమెంటు పరిదిలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నవోదయ విద్యాలయ స్థాపించారని పేర్కొన్నారు. ఇటీవల తిరుపతి జిల్లా ప్రత్యేకంగా ఏర్పడిన నేపథ్యంలో తాజా గణాంకాలను పరిశీలించి తిరుపతి జిల్లాలో కొత్త నవోదయ విద్యాలయ స్థాపనకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటు సమయంలో తిరుపతి జిల్లాని పరిగణలోకి తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి కేంద్ర విద్యా శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, తిరుపతి జిల్లాలో నవోదయ విద్యాలయ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నవోదయ విద్యాలయ స్థాపన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు.

## ఎస్వీయూలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో స్పాట్ అడ్మిషన్ల కోసం వందల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని, తక్షణమే అధికారులు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రెక్టార్ సిహెచ్ అప్పారావునును శుక్రవారం కలసి ఖాళీ సీట్లను భక్తి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వియూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్స్ కోసం వందలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారని, వారి వివరాలు కూడా యూనివర్సిటీలో నమోదు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభమయ్యాయి, దాదాపు అన్ని డిపార్ట్మెంట్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో లేక వెలవెలబోతున్నాయని వాపోయారు. రాయలసీమ విద్యార్థి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జ్యోతి ప్రకాష్ మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని డిడిలో డిగ్రీ విద్యార్థులు దాదాపు పరీక్షల్లో రాసి సంవత్సరమైనప్పటికీ ఫలితాలు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫలితాలు చేసి విద్యార్థులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, జిల్లా సెక్రటరీ సురేష్ యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప దేశభక్తితో ముందుకు సాగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులను మంచి పౌరులుగా ముందుకు సాగుతూ బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడమే నిజమైన దేశభక్తిఅని ఎస్వియూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణి అన్నారు. వందేమాతరం గీతం రచించి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ప్రకాశం భవనం ఎదుట జాతీయ జెండాకి వందనం చేసి వందేమాతరం గీతాన్ని విద్యార్థులతో కలిసి ఆలపించారు. ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఏకమవ్వాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, స్కాలర్స్ మంచి క్రమశిక్షణతో ఉన్నారని, భవిష్యత్తులో వివిధ రంగాల్లో విజయం సాధిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి సోదరభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస రాజు, సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి, ఎకనామిక్స్ విభాగాధిపతి ప్రొ.రాధిక, ఎకనామెట్రిక్స్ విభాగాధిపతి డా.కె.సునీత, ప్రొ.వినోదిని, ప్రొ.సాయి సుధా, ప్రొ.ఆర్.సునీత, ప్రొ.సత్యవతి, సీనియర్ అసిస్టెంట్ కీర్తి, ఉద్యోగి అరగొండ నరసింహులు గౌడ్, అకడమిక్ కన్సల్టెంట్స్, నాన్ టీచింగ్ సిబ్బంది, వివిధ విభాగాల పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జల్లిపాటి రవికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వియూ ఆంగ్ల విభాగం పరిశోధన విద్యార్థి జల్లిపాటి రవికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు సిఈ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ విభాగం ఆచార్య జిఎం సుందరవల్లి పర్యవేక్షణలో "ద ఉీవ్ ర ఆఫ్ రాజా రావు యాన్ ఓవర్వ్యూ" అనే అంశంపై పరిశోధన గ్రంథన్ని వర్సిటీకి సమర్పించారు. ఇందుకుగాను జల్లిపాటి రవికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అకాడమిక్ కన్సల్టెంట్లు, వారి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## వర్షంతో ఉధృతమైన గొడ్డు కాలువ... వేగంగా స్పందించిన పోలీసులు

**– సంతపేటలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య**

**ప్రజల భద్రతకు అహర్నిశలు కృషి**



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంతపేట ప్రాంతంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలతో గొడ్డు కాలువ ఉధృతంగా ప్రవహించింది. వరద నీరు పెరిగి లోతట్టు ప్రాంతాల్లోకి చేరడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిస్థితిని గమనించిన చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ టి. సాయినాథ్ పర్యవేక్షణలో, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు.

**లోతట్టు ప్రాంతాల్లో పోలీసుల పహారా...**

వర్షం కారణంగా నీరు చేరిన ప్రాంతాల్లో పోలీసులు రాత్రంతా పహారా నిర్వహించారు. వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలను సురక్షిత ప్రదేశాలకు తరలించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించారు. అవసరమైన చోట లైఫ్ జాకెట్లు, తాడు, టార్చ్‌లైట్లు సిద్ధంగా ఉంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**అత్యవసర సేవల సమన్వయం..**

ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అత్యవసర సేవలను సమర్థంగా నిర్వహించారు. కాలువకు సమీపంలోని ప్రాంతాల్లో నీరు పెరగకుండా మురుగునాళాల శుభ్రపరిచే చర్యలు చేపట్టారు.

**ప్రజలకు జాగ్రత్త సూచనలు....**

"పిల్లలను బయటకు పంపవద్దు, నీటిలో నడవవద్దు, ఏదైనా ప్రమాద సూచన కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి" అంటూ ప్రజలకు సూచనలు అందించారు. ప్రజల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యతనని ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య తెలిపారు.

**అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించండి...**

అత్యవసర పరిస్థితుల్లో 112 హెల్ప్‌లైన్ లేదా 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కి, అలాగే 9440900005 నంబరుకు సమాచారమివ్వాలని ప్రజలను ఆయన కోరారు. ప్రజల ప్రాణాలు మాకెంత ముఖ్యం ప్రతి వర్షం సమయంలో అది మరింత గుర్తుకు వస్తుంది ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య.

## ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజావేదిక

– ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎన్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజావేదిక ప్రతి మండలంలోనూ నిర్వహించడం జరుగుతుందని శాసనసభ్యులు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. కార్వేటినగరం వేణు గోపాల స్వామి ఆలయం సమీపంలో ప్రజా ఫిర్యాదుల దినోత్సవం శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీని పరిశీలించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి. తాసిల్దార్ నాగరాజు, మండల స్థాయి అధికారులు, మండలానికి అధికారులు పాల్గొన్నారు.

## యర్రావారి పాలెంలో వందేమాతరం గేయం గీతాలాపన



**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి.సరళ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు వందేమాతరం గీతాలాపన చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యర్రావారి పాలెం మండల కేంద్రంలో వందేమాతరం గేయాన్ని పాడటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం పోరాట స్ఫూర్తి గీతం, ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతర గేయం అన్నారు. నవంబర్ 7 తారీఖు 1875 సంవత్సరంలో బంకించంద్ర చటర్జీ పాటను స్వరపరచి దేశానికి అందించారని తెలిపారు. విద్యార్థులతో కలసి మూడు రంగుల జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలలో భారత్ స్కౌట్, గైడ్ ఫౌండేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ మందిర కుంభాభిషేక మహోత్సవంలో విప్ థామస్



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** మండలంలోని మగ్రిపల్లి గ్రామం నందు శ్రీకృష్ణ భజన మందిరం పుష్కర కుంభాభిషేకం మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కు ఘన స్వాగతం పలికి మేళ తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతి తో తీర్థ ప్రసాదం అందించారు. శుక్రవారం నాగదేవత ఆలయం వద్ద వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అస్వర్థ నారాయణ కళ్యాణ మహోత్సవం రాగి చెట్టు వేప చెట్టుకు జరగడం జరిగింది. రుక్మని సత్యభామ సామేత శ్రీకృష్ణ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. మధ్యాహ్నం రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మెదవాడ మాజీ సర్పంచ్ జలంధర్ నాయుడు, జిల్లా సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు,ఆలయ నిర్వహకులు గుడివాడ కుమార్ నాయుడు గుడివాడ మోహన్ బాబు నాయుడు, సందీప్,వెంకటరత్నం నాయుడు ,సాంబశివ నాయుడు మాధవ నాయుడు, రుకేష్ ,కార్తీక్, దీపక్ మధు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గీతావైభవ పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 23న నిర్వహించే శ్రీకృష్ణ గీతా వైభవ మహోత్సవం పోస్టర్ ను వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, డీన్స్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.సి ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ గీతా జయంతిని పురస్కరించుకుని డివైన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించేందుకు అన్నమయ్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని పిలుపునిచ్చారు. తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాణ పత్రం అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 8639451323, 9036910821 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## చేనేత కార్మికులకు వరద సహాయం



**సూళ్లూరుపేట మేజర్,న్యూస్:** సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మగ్గం గుంటల్లో నీరు చేరిపోవడంతో ఉపాధి అవకాశాలు కోల్పోయిన చేనేత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వరద సహాయం కింద నిత్యవసర వస్తువులను శుక్రవారం సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెల వల విజయ శ్రీ చేతుల మీదుగా చేనేత కార్మిక కుటుంబాలకు 50 కిలోల బియ్యం, చక్కర, కందిపప్పు , ఎర్రగడ్డలు, ఉల్లగడ్డలు కూడా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ గోఫినాథ్ రెడ్డి, సూళ్లూరుపేట మార్కెటింగ్ చైర్మన్ ఆకుతోట రమేష్, రైతు సహకార సంఘం ఛైర్మెన్ ఎ.జి కిషోర్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుదాకర్ రెడ్డి, మాదవ నాయుడు , మునస్వామి, దంతాల రవి, సురేష్, ఇ.వి. సురేష్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం : డిఎల్ఎస్ఏ సెక్రటరీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాజీ మార్గమే రాజ మార్గంగా డిసెంబరు 13 న లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి భారతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు లోని డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ తన ఛాంబర్ నందు డిసెంబరు 13 న నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గంగా గుర్తించి జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహిస్తారని ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవడానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా కాలంగా పరిష్కారం కానీ అనేక కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోచ్చన్నారు. భావోద్వేగాలు, క్షణిక కాలం లో చేసే తప్పుల పై నమోదైన కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. బ్యాంక్ కేసులు, ఆక్సిడెంట్‌లు, ఇన్సూరెన్స్ కేసులు, వివాహ సంబంధ కేసులు, సివిల్ చిన్న పాటి క్రిమినల్ కేసులు, రెవెన్యూ కేసులకు సత్వర న్యాయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ ఇప్పించి రాజీ అనంతరం కేసు కొట్టివేయడం జరుగుతుందన్నారు. ఈ కేసులకు అప్పీలు ఉండదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కోర్టు సమయంతో పాటు కక్షిదారుల సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో ప్రతి రోజూ లోక్ అదాలత్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వందేమాతరం భారతీయుల గుండె చప్పుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యావత్తు ప్రజలలో చైతన్యం కలిగించి భారతీయల గుండె చప్పుడుగా నిలిచిన గేయం వందేమాతరం ఎంతో గొప్పదని ఎస్వీ పశువైద్యశాల రిటైర్డ్ ప్రొఫెసర్ కె.కృష్ణరెడ్డి అన్నారు. దేశ ప్రధాని మోదీ పిలుపుమేరకు రైల్వే కాలనీలోని సరస్వతి శిశుమందిర్ లో ఎస్వీ వ్యవసాయ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ హేమంత్ కుమార్ అధ్యక్షతన వందేమాతరం గీతం150



సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నేత నవీన్ హాజరై వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర ఉద్యమాన్ని ఊహించలేమని, ఆనాడు బ్రిటిష్ వారు 1000 ఫిరంగులు ఎక్కుపెడితే మన భారతీయులు వందేమాతరం అన్న ఒక్క నినాదంతో వెయ్యి ఫిరంగులకు మించిన భయాన్ని బ్రిటిష్ వారి గుండెల్లో పుట్టించారన్నారు. వందేమాతరం నినాదాన్ని పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా నినదించారని, అంత గొప్ప స్ఫూర్తిని, ఉద్యమ కాంక్షను రగిలించిన ఆ శక్తివంతమైన గీతమే మన "జాతీయ గీతం" అవడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. అనంతరం మాతరం మాతరం వందేమాతరం, భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో పిల్లలు, పెద్దలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం ప్రజలకు బ్లడ్ అందుబాటులో ఉం దేందుకు ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో బ్లడ్ బ్యాంకును ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చెప్పారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు శుక్రవారం



బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ కుప్పం వాసులు అత్యవసర సమయాలలో రక్తం కావాలి అంటే తిరుపతి, చిత్తూరులతో పాటు తమినాడు, కర్ణాటక ల పై ఆధార పడేవాళ్ళు.. ప్రస్తుతం కుప్పంలోనే బ్లడ్ బ్యాంక్ ఓపెన్ చేయ డంతో స్థానికులకు ఎంతో అనుకూలంగా మారింది అన్నారు. ముఖ్యం గా పేదలు ఒక్క యూనిట్ బ్లడ్ కావాలి అంటే వేలకు వేలు చెల్లించాల్సి వచ్చేది అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఖర్చులు లేకుండా 24 గంటలు రక్తం అందుబాటులో ఉంటుంది అన్నారు. ఇలాంటి సౌకర్యా రాన్ని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్థానికలు,ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, పి.ఎస్ మునిరత్నం, ఆస్పత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కదా అడ్వైజర్ ర్జాజ్ కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, హాస్పిటల్స్ సూపర్డెంట్ విజయలక్ష్మ,ఆర్ఎంఓ శ్యామలా దేవి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు


**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మెప్మా కార్యాలయంలో నగరి నియోజకవర్గ జాతీయ బలిజ సంఘం అధ్యక్షుడు ఎంవి బాబు ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు ..హాజరైన ప్రముఖులు.. ఉదయం 11:30 నిమిషాలకు నాగలాపురం రోడ్ లోని మెప్మా కార్యాలయంలో క్యాన్సర్ అవేర్నెస్ డే సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి డాక్టర్ మంజుల డాక్టర్ మహేష్ తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ వేదికను



అలంకరించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గతవారం తుఫాన్ సందర్భంగా నగరి నియోజకవర్గ జాతీయ బలిజ సంఘం అధ్యక్షుడు ఎంవి బాబు ఎస్టీ కాలనీ ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో 60 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం అదేవిధంగా ఈరోజు ఈ అవగాహన సదస్సుకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం అభినందించి దగ్గ విషయమని కమిషనర్ కృష్ణారెడ్డి ఎంవి బాబును కొనియాడారు తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ మాట్లాడుతూ స్త్రీ మూర్తులుకి ఎక్కువగా క్యాన్సర్ వ్యాధి వస్తుందన్నారు. డాక్టర్ మంజుల డాక్టర్ మహేష్ క్యాన్సర్ పట్ల జాగ్రత్తలను స్పష్టంగా అక్కడున్న వారందరికీ వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ శేఖర్ రాయల్ గాలి బ్రదర్స్ కదిరి వేలు మణికంఠం (పిఠాపురం పిల్ల జమిందార్) రాజీవ్ నగర్ మనీ గోపి రాయల్ సోము తదితరులు పాల్గొన్నారు ఆ తర్వాత ఎంవి బాబు ప్రసంగిస్తూ క్యాన్సర్ అవేర్నెస్ డే మీద అవగాహన కల్పించడానికి విచ్చేసిన ప్రముఖ వైద్యులు మరియు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ గూటికి వైసీపీ సర్పంచ్

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పాలచురు పంచాయతీ పరిధిలోని కప్పగుంట గ్రామానికి చెందిన సర్పంచ్ పెళ్ళూరు షర్మిల రెడ్డి, ఆమె భర్త పెళ్లూరు అనిల్ రెడ్డి,సుమారు 50 కుటుంబాలకు పైగా వైసీపీని వీడి టీడీపీ చేరారు. శుక్రవారం కప్పగుంట కండ్రిగ గ్రామంలోని సర్పంచ్ నివాసం వద్ద సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో వైసీపీ ని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ సర్పంచ్ పెళ్లూరు షర్మిల రెడ్డి ని పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కప్పగుంట కండ్రిగ గ్రామ ప్రజలు సహకరించాలన్నారు.పార్టీ కండువ కప్పుకున్న టీడీపీ నాయకులు పెళ్లూరు అనిల్ రెడ్డి ని స్థానిక టీడీపీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకురావాలన్నారు.అదేవిధంగా రానున్న



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ నేత్రుత్వంలో పార్టీ ని గెలుపు దిశగా తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి,చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు,నాయకులు పాపాడి రాజరెడ్డి,అక్కరపల్లి మాధవ్ రెడ్డి,పాలచురు నరేంద్ర యాదవ్,గంగబత్తిన శ్రీనివాసులు,సన్నారెడ్డి వేణు రెడ్డి, ఏంపల్లి వెంకటేశ్వర్లు, కృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

# సూర్య, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన ఆదిదంపతులు

**వాహన సేవలలో పెద్ద సంఖ్యలో భక్తులు**

**భక్తులకు అన్న ప్రసాద వితరణ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున పురాతనంగా కలిసి ఉన్న రుద్ర పాద కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆది దంపతులు సూర్యచంద్ర ప్రభ వాహనాలలో ఊరేగుతూ భక్తులకు అభయ మించారు. అర్చకుల బృందం వేకువజామునే స్వామి అమ్మవార్లను



సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పంచ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు పీతాంబరాలను కట్టబెట్టారు. ఏడు వారాల నగలతో అలంకరించారు. నానావిధ పరిమళ పుష్పాలతో ముస్తాబు చేసి ఉదయం సూర్యప్రభ వాహనంలో ఉంచి ఆలయం చుట్టూ ఊరికి ఎంత చేశారు మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు



అన్నప్రసాద వితరణ చేశారు. రాత్రి చంద్ర ప్రభ వాహనంలో ఆదిదంపతులైన ఆనందవల్లి సమేత అగస్తీశ్వర స్వామి వారు ఊరేగితో భక్తులకు అభయమించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా తొండవాడ గ్రామస్తులు యువత చర్యలు చేపట్టారు.



## శ్రీవారి దర్శనానికి దళారులను నమ్మి మోసపోవద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగప్రదక్షిణం టోకెన్ల జారీ కొరకు గతంలో ఉన్న డిప్ విధానం కాకుండా ఆన్‌ల్కెన్ లో ముందు వచ్చిన వారికి ముందు అను పద్ధతిలో వచ్చే ఫిబ్రవరి నుండి ఆన్‌ల్కెన్ కోటా విడుదల చేయనున్నట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. తిరుచానూరు లోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం. భక్తుల సౌకర్యార్థం దాదాపు రూ.25 కోట్లతో తిరుమలలోని ఆళ్వార్ ట్యాంక్ గెస్ట్ హౌస్ నుండి గోగర్భం డ్యాం సర్కిల్ వరకు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నాం.భక్తుల సూచనలు మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, ఇతర దర్శన టోకెన్లు జారీ చేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు టీటీడీ బోర్డు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో రూ.750 కోట్ల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో 5 వేల భజన మందిరాలు నిర్మాణం. తిరుమల అటవీ ప్రాంతంలో రానున్న 10 సంవత్సరాలలో జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు టీటీడీ బోర్డు నిర్ణయం.టిటిడి ఆలయాలలోని ఆయా ప్రాంతాలలో భక్తుల రద్దీకి తగ్గట్లుగా అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రాకారం, కల్యాణోత్సవ మండపం, రాజ గోపురం తదితర అభివృద్ధి పనులు ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. శ్రీవారి దర్శనానికి దళారులను నమ్మి మోసపోయిన్నట్లు ఇటీవల హైదరాబాద్‌కు చెందిన కొందరు భక్తులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇలాంటి ఫిర్యాదులు తరచు వస్తున్నాయి. కావున భక్తులు శ్రీవారి దర్శనానికి దళారుల మాటలు విని మోసపోవద్దని, ఆన్‌ల్కెన్ ద్వారానే దర్శన టోకెన్లు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, సిఇ టి.వి. సత్యనారాయణ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతికి చేరుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**నేడు కలెక్టరేట్ లో పలు శాఖలపై డిప్యూటీ సీఎం సమీక్ష**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం రాత్రి తిరుపతికి చేరుకున్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అటవీ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే చిత్తూరు ఉమ్మడి జిల్లాలో ఏనుగుల వల్ల ఏర్పడుతున్న ప్రమాదాలపై అటవీ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష జరుపుతారు. శుక్రవారం రాత్రి 9గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రేణుగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి పవన్ కళ్యాణ్ నేరుగా బస చేసేందుకు తన పల్లి క్రాస్‌లోని తాజ్‌హోటల్‌కు చేరుకున్నారు. శనివారం ఉదయం 8 గంటలకు తాజ్ హోటల్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి కడప మార్గంలోని మామండూరు ఫారెస్ట్ అతిథిగృహం వద్దకు చేరుకుంటారు. అక్కడ రెండు గంటల పాటు మామండూరు అటవీ ప్రాంతాన్ని పర్యటించడంతోపాటు స్థానికులతో చర్చించి అటవీ శాఖ అధికారులతో సమీక్ష జరుపుతారు. 11 గంటలకు మంగళం రోడ్డులోని ఎర్రచందనం గౌడన్‌ను పవన్ కళ్యాణ్ పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో పలు శాఖలపై సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు తాజ్ హోటల్కు చేరుకుని మూడున్నర గంటల వరకు అక్కడే ఉంటారు. తిరిగి అక్కడ నుంచి బయలు దేరి రేణిగుంట విమానాశ్రయానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుని హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

# డబ్బులిస్తే.. డబుల్ ఇస్తాం!

**పోలీసుల అదుపులో ఓ స్వచ్ఛంధ సంస్థ నిర్వహకులు**

**అనేక మందిని నమ్మించి కోట్ల నగదు దిగమింగిన ఘనులు**

**ఆ తిరుపతి, నెల్లూరు, పలు జిల్లాలో ఇళ్లు నిర్మించి ఇస్తామని లక్షల్లో నగదు వసుళ్లు**

**మాయ మాటలు చెప్పి మోసం చేసిన వ్యక్తితో పాటు మరోక మహిళను పోలీసులకు పట్టించిన బాధితులు**

**న్యాయం చేయాలంటున్న బాధితులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తమ స్వచ్ఛంధ సంస్థతో పేదలను అదుకుంటామని చెప్పి నమ్మించి, పక్కాగా ఇళ్లు నిర్మించి ఇస్తామని అనేక మందికి మోసం చేసి కోట్లా నగదు వసుళ్లా చేసిన ఓ ఘనడిని నాయుడుపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని స్వచ్ఛంద సంస్థ పేరుతో ఓ ముఠా ఘరానా మోసానికి పాల్పడుతున్నది. ఓజిలి మండల లోని కుందాం, కారూరు, మాచవరం, వెంకటగిరి, నాయుడు పేట, నెల్లూరు, తిరుపతి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రదేశాల్లో గుట్టు చప్పుడు కాకుండా కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఒక్క ఓజిలి మండల,నాయుడుపేటలోనే లక్షల రూపాయలు కట్టి మోసపోయిన బాధితులు స్వచ్ఛంధ సంస్థలో కీల కంగా వ్యవహరింలోకి తీసుకున్నా రు. ఒక్క నాయుడుపేటలోనే లక్షల రూపాయలు కట్టి మోసపోయిన బాధితులు స్వచ్ఛంధ సంస్థలో కీలకంగా వ్యవహరించిన గురుప్రసాద్ అనే వ్యక్తి తో పాటు నగదు వసుళ్లాకు పాల్పడే ఓ మహిళను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. తీగలాగితే డొంక కదిలినట్లుగా వీరి మోసాలు అనకొండ మాదిరిగా ఒకోక్కటిగా బయట పడుతున్నాయి. బాలయపల్లికు చెందిన గురుప్రసాద్, ఓజిలి మండలం కుందాం గ్రామానికి చెందిన ఓ మహిళలతో కలసి ఏపీఆర్ డీ అనే పేరుతో ఏడాది కిందట ఓ స్వచ్ఛంధ సంస్థను నెలకోల్పోరు. ముందుగా కొంతమంది నిరుపేదలను సంస్థద్వార అదుకుంటామని చెప్పి కొంత నగదు చెక్కులు ఇచ్చి నమ్మించారు. అంతే కాకుండ స్వచ్ఛంధసంస్థ పేరుతో నాయుడు పేట కాకుండ, తిరుపతి,నెల్లూరు జిల్లాలో పరిధిలోని పలు మండలాలలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇళ్లు నిర్మించి ఇవ్వక పోవడం, వారి సెల్ ఫోన్లు సైతం పనిచేయక పోవడంతో బాధితులు మోస పోయామని గ్రహించారు. నమ్మించి . మోపం చేసిన స్వచ్ఛంధ సంస్థ నిర్వహకులు నాయుడు పేట పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుసుకుని ఒకొక్కరుగా వస్తు వారు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని పోలీసులు కూపి లాగుతున్నారు. స్వచ్ఛంధ సంస్థ పేరుతో మోసం చేసిన వారి బ్యాంక్ ఖాతాలు తదితర వాటిని సైతం పోలీసులు పరిశీలన చేస్తున్నారు. బాధితులు మాత్రం మాకు న్యాయం జరిగేలా చూడలని పోలీసులను వేడుకుంటున్నారు.



అనేక మందిని నమ్మించి మోసం చేసిన ఘరానా మోసగాడు (ఫైల్)





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**

1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**

1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**

1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

### ప్రభుత్వ మహిళ ప్రసూతి వైద్యశాల

# సూపరింటెండెంట్ అక్రమాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలి

**– నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిలో వంటలు చేయడం అరికట్టాలి**

**– ఊహించని ప్రమాదాలకు దారితీస్తే అప్పుడు స్పందిస్తారా**

**– తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అక్రమాలకు అడ్డగా మారిందని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ప్రాణాలను కాపాడాలని. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో నిబంధనలకు విరుద్ధంగా గర్భిణీల వార్డు ప్రక్కన వంటావార్పు చేస్తున్నారని చెప్పారు. సిలిండర్లు పెట్టి వంట చేసి క్యాంటీన్లో లాగా వచ్చిన వారికి టీ, కాఫీలు, అల్పాహారాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. వంటావార్పు కోసం దాదాపు మూడు, నాలుగు సిలిండర్ లను వినియోగిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో అనధికారికంగా సుధీర్ అనే వ్యక్తి ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నాడని దీనికి ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. క్యాంటీన్ నిర్వహణపై ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, నర్సింగ్ సూపరింటెండెంట్ ను ప్రశ్నిస్తే తమకు క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి ఏమీ తెలియదని చేతులు దులుపుకోవడం ఆవేదన కలిగించిందన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆస్పత్రి భవనం లోపల గర్భిణుల వార్డు పక్కన అనధికారికంగా ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న తమకు సంబంధం లేదని సూపరింటెండెంట్ దగ్గర నుంచి ఇతర అధికారులు తప్పించుకోవాలని చూడటం దారుణం అన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రిలో మహిళలకు సకాలంలో వైద్యం అందించడానికి అందుబాటులో ఉండాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు ఆసుపత్రిలో ఉండకుండా విధులకు గైర్హాజర్ అవుతున్నారని సిబ్బంది ఆరోపిస్తున్నారని చెప్పారు. తాము చేయాల్సిన పనులను పీజీ డాక్టర్ల చేత చేయిస్తున్నారని ఇందుదుకోసం ఆస్పత్రిలో మూడవ అంతస్తును పీజీ లకు హాస్టల్ గా మార్చి వేశారని చెప్పారు. స్వయంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆసుపత్రిలో కన్నా మాధవనగర్ లోని తన సొంత క్లినిక్ దేవి నర్సింగ్ హెూమ్ లో ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని దీనిపై ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించడం లేదని రోగులు వాపోతున్నారన్నారు. రెండేళ్ల ఆడిట్ ను కడపలో ఉన్న తమకు అనుకూలమైన యు డి సి సుదీర్ చేత చేయించడం పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఆసుపత్రిలో నలుగురు క్లర్కు ఉన్నా వారిని కాదని జూన్ లో అవినీతి ఆరోపణల కారణంగా బదిలీ అయిన సుదీర్ ను ప్రత్యేకంగా పిలిపించుకొని ఆడిటింగ్ చేయించాల్సిన అవసరం సూపరింటెండెంట్ ప్రమీల కు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అధిక ధరలు కోట్ చేసి అవసరం ఉన్నా లేకున్నా కొనుగోలు చేశారని ఆ విషయం బయటపడకుండా అవినీతిలో కొమ్ములు దీరిన సుదీర్ ను పిలిపించి ఆడిటింగ్ చేయించారని అందరూ ఆరోపిస్తున్నారన్నారు. ఆడిటింగ్ చేయడానికి సుదీర్ ను ప్రత్యేకంగా పిలిపించుకున్న సూపరింటెండెంట్ ఆగస్టు నెల 20వ తేదీ నాటికి ఆడిటింగ్ పూర్తయినా అతని రిలీవ్ చేయలేదన్నారు. చివరికి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న సుధీర్ ఆ తర్వాత రిలీవ్ అయినా అందుకు సంబంధించినటువంటి రికార్డులు, ఫైల్స్ ఆసుపత్రిలోని క్లర్కులకు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజేశారు. దీని వెనుక వారి అవినీతి అక్రమాలు స్పష్టంగా అవుతోందని జిల్లా కలెక్టర్ దీనిపై విచారణకు ఆదేశించి సూపరింటెండెంట్ ప్రమీల, యుడిసి సుదీర్‌ల పైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా క్యాంటీన్ నిర్వహిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గొడుగు చింత గోపి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం జాతీయ గేయం ఆవిర్భావ దినోత్సవం

**వాకాడు, మేజర్ న్యూస్ :** వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలోని శుక్రవారం జాతీయ గేయం వందేమాతరం 150 వ సంవత్సరములు పూర్తి కాబడిన సందర్భముగా ప్రతి ఒక్కరు ఆ మధుర జాతీయ గేయాన్ని ఆలపించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. ఈ నేపథ్యంలో వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పరిపాలనాధికారి సి.శ్రీనివాసులు అధ్యక్షతన వందేమాతరం జాతీయ గేయం ఆలపించడం జరిగింది. ఈ 150 వసంతాలు పూర్తికాబడిన సందర్భంగా వాకాడు మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఆ మధుర గేయాన్ని ఆలపించారు. అనంతరం కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా మన భారతదేశంలో చొరబడి మన హక్కులను హరించి మనల్ని 200 సంవత్సరాలు పైగా పాలించారన్నారు, అప్పట్లో మన స్వతంత్ర సమరయోధులు పోరాటానికి ఊతమిచ్చి వారి నర నరములలో జాతీయ వాదాన్ని నింపిన గొప్ప గేయంగా వందేమాతరం నిలిచింది అని అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ వందేమాతరం గేయాన్ని ఆనందమఠ్ అనే నవల నుంచి సేకరించారని 1875వ సంవత్సరంలో దీన్ని రచించడం జరిగింది అన్నారు. 1896వ సంవత్సరం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మీటింగ్లో దీన్ని మొట్టమొదటిసారిగా ఆలపించడం జరిగింది అని తెలియజేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వారు వందేమాతర గేయానికి 150వ వసంతాలు పూర్తికాబడిన సందర్భంగా ప్రతి ఒక్కరు జాతీయవాదాన్ని మదిలో నింపుకొని స్వతంత్ర సమరయోధులు మన కోసం తీసుకువచ్చిన స్వతంత్రాన్ని దేశ అభివృద్ధికై ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేస్తూ పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మండల తాసిల్దారు మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మన యొక్క చరిత్రను ఎప్పటికీ మర్చిపోకూడదని అప్పటి స్వతంత్ర సమరయోధులు త్యాగాలే ఈరోజు మనం అనుభవిస్తున్నటువంటి ఫలాలుగా చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఎంఈఓ ఎస్.ఎల్సీ.ఈ.ఎఫ్ హెచ్.యం మాట్లాడుతూ అప్పట్లో ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటిష్ రాణి గురించి పొగుడుతూ పాడాలని బ్రిటిష్ వారు మన భారత దేశ ప్రజలను ఎంతగానో హింసించేవారు అని తెలియజేశారు వారికి వ్యతిరేకంగా బంకించంద్ర చటర్జీ మన దేశ చరిత్రను గొప్పగా వర్ణిస్తూ వందేమాతర గేయాన్ని రచించడం జరిగింది అని తెలిపారు. అనంతరం పరిపాలన అధికారి శ్రీనివాసులు, తాసిల్దారు సయ్యద్ ఇక్బాల్, పాఠశాల విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఆనంద్, నసీం ఆలి, ఏ.ఈ పి.ఆర్ కిరణ్ కుమార్, ఆర్.బ్ల్యూ.ఎస్ ఏ.ఈ సుమాంజలి, ఏ.పీ.ఓ విజయ, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత ఆరోగ్య శిబిరంకు విశేష స్పందన



**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్, కే సి హాస్పిటల్, కుప్పం వారిచే జెడ్పీ హై స్కూల్ , నాయనారులో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.దాదాపు 200 విద్యార్థులు మరియు స్థానికులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ మహేష్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు కోరిక మేరకు కే సి హాస్పిటల్ వారిచే ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని విద్యార్థులు చదువులో మరియు ఇతర రంగాల్లో రాణించాలంటే మంచి ఆరోగ్య ఎంతో ముఖ్యమని, అందుకే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ఆరోగ్యపు ఆలవాటులపై అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు . అదే విదంగా కే సి హాస్పిటల్ డా. భవ్య మాట్లాడుతూ గ్రామీణప్రాంత విద్యార్థులకు దంత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, దానివలన విద్యార్థులు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.అంతే కాకుండా విద్యార్థులకు తమ హాస్పిటల్ నుంచి ఎటువంటి వైద్య సహాయం ఐనా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, సభ్యులు జయరాం నాయుడు, డా . వరప్రసాద్, కె.సి హాస్పిటల్ పి.ఆర్.ఓ శబరీష్ , రూపేష్, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తోనే మానవాళికి మనుగడ

**– తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం కొత్త కండ్రిగ పంచాయతీ టీవీ సపార్లు గ్రామంలో బి రాగమ్మ మహిళ రైతుకు సంబంధించిన బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంమానవాళి మనుగడకు సురక్షితమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. ¬ ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల టీం లీడర్ విమల మాట్లాడుతూ దేశం మొత్తం ప్రకృతి వ్యవసాయ విధానాల కోసం మన రాష్ట్రం వైపు చూస్తున్నారని అందులో భాగంగా మేఘాలయ రాష్ట్రం నుంచి కొంతమంది ప్రతినిధులు రామచంద్రపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వారం రోజులుగా సందర్శిస్తున్నారన్నారు. అలాగే అగ్రికల్చర్ స్టూడెంట్స్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తూ కషాయాల తయారీ విధివిధానాల గురించి ప్రత్యక్షంగా చేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ యజమాని బి. రాగమ్మ మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిపిఎం ఏ . షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు దశపర్ని, బ్రహ్మోస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడి కి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడ కొరకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం దాదాబీర్ గ్రామస్తులు శేఖర్ నాయుడు, వివిఓ, హెల్త్ న్యూట్రిషన్ సిబ్బంది,,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి దీన గాథ



**కోట,మేజర్ న్యూస్:** కోట మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన కాపులూరు మునెమ్మ 90 ఏళ్ల పైబడిన వృద్ధురాలు ఆమెకు గతంలో ప్రభుత్వ పింఛను వచ్చేది. గత కొన్ని నెలలుగా తంబు పడటం లేదని పెన్షన్ ఇవ్వడం లేదంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయం సిబ్బందిని అడిగితే మీ సేవకు వెళ్లి ఆ వృద్ధురాలు కళ్ళు, వేళ్ళు చేసుకురండి పెన్షన్ ఇస్తామని చెబుతున్నారని తమ సహాయకులు తెలిపారు. కానీ ఆమె మీ సేవ కేంద్రానికి వచ్చే స్థితిలో లేదని వారు తెలిపారు. కనుక సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ఆమె పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతున్నారు.



## ఎంజీఎంలో ఘనంగా జాతీయ గీతం ఆలాపన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎంజీఎం పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గేయాలపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ. కేవీఎన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశభక్తితో గీతాలాపన చేసిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి ప్రశంసించారు.

## ఉడతావారిపాలెంలో యూరియా పంపిణీ

**చిల్లకూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉడతావారిపాలెం గ్రామ పంచాయతీలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. శుక్రవారం ఉడతావారిపాలెం, అంకులుపాటూరు, రామారెడ్డిపాలెం మరియు వడ్డికండ్రిగ గ్రామ రైతులకు యూరియా పంపిణీ చేయడమైనది. సదరు కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ (%జుః పీఃజ%) ప్రస్తుతం కనుపూరు ముత్యాలమ్మ బోర్డు మెంబర్ అన్నం మునిశేఖర్, ఎలుగు మల్రెయ్య (బాలు), దొడ్ల సురేంద్ర, పిట్టి లోకేష్, ఉదయగిరి గురవయ్య, నిండలి వీరస్వామి, జోగి చిరంజీవి, ఉడతా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ ప్రసాద్, బెల్లంకొండ మస్తానయ్య, ఇతర నాయకులు, వ్యవసాయ (అగ్రికల్చర్) సహాయకులు రవికుమార్ పాల్గొనడం జరిగింది.





## చిత్తూరులో సివిల్ పోలీసులకు మొదలైన ఫైరింగ్ ప్రాక్టీసు....

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాషా శుక్రవారం గంగాధర్ నెల్లూరు వద్ద గల చిత్తూరు పోలీస్ డిపార్టుమెంటు కు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు సివిల్ అధికారులు మరియు సిబ్బందికి కు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులు నిరంతరం పరిరక్షిస్తూ ఉంటారు. కావున ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమా



నాలను నివృత్తి చేసుకోవాలని సూచి చారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెను జాగ్రత్తగా చేయవలెనని ఆదేశించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గూర్చి పలు సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని తెలిపారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీసు నందు ఆర్.ఐ. అడ్మిన్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడైతే సేవ అవసరమో అక్కడ లయన్స్ క్లబ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో ఒక్కడ తమ అవసరం ఉంటుందో అక్కడ తమ క్లబ్ తప్పక ఉంటుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్లూరు గోపాలకృష్ణ తెలియజేశారు. శుక్రవారం గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా క్లబ్ సభ్యులు గూడూరు పట్టణంలో పలు సేవ కార్యక్రమాలను నిర్వహించారు. గూడూరు రెండవ పట్టణంలోని నర్సింగరావు పేటలో ఉన్న అంగనవాడి కేంద్రంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్లూరు గోపాలకృష్ణ అధికార పర్యటన కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ దాతృత్వంతో ప్లేట్లు, గ్లాసులు మరియు వాశిలి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం సహోదరి డాక్టర్ సుగుణమ్మ టీవిని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ నిత్యం పేదలకు నిర్వహించే సేవా కార్యక్రమాలు మరువలేనివని, ముఖ్యంగా విద్య వైద్యం అందించడంలో ముందుంటున్నారని తెలియజేశారు. అనంతరం



గవర్నర్ దంపతులను, అలాగే టిడిపి మైనారిటీ నాయకులు రహీమ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ అక్కన రమణయ్య, కార్యదర్శి ఆర్ రవి చంద్రారెడ్డి, ట్రెజరర్ పి వీరేంద్రనాథ్, ఏలూరు అరుణ, వాకాటి రామ్మోహనరావు, జగన్మోహన్, రీజనల్ చైర్మన్ ఆదర్శ కృష్ణమూర్తి, జాన్ చైర్మన్ ప్రసాద్, అంగనవాడి కార్యకర్త హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వందేమాతరం

**గూడూరు, మేర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ %ః% వెస్ట్ క్లబ్స్ కార్యక్రమాలలో భాగంగా వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం లయన్స్ క్లబ్ కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు వందేమాతరం గేయం ఆలపించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ మరియు వెస్ట్ క్లబ్స్ వందేమాతరం గేయం కార్యక్రమాన్ని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్వి రావు మాట్లాడుతూ వందేమాతరం గేయం అందరితో కలిసి ఆలపించడం చాలా సంతోషం గా ఉంది అని



తెలియజేసారు. ఈ కార్యక్రమంకి డిస్ట్రిక్ట్ అడిషనల్ కాబినెట్ సెక్రటరీ ఎంజెఎఫ్ లయన్ గురునాధం, వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బి సుధాకర్, ట్రెజరర్ లయన్ గోపినాథ్ రెడ్డి, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ లయన్ వెంకయ్య,వెస్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మరియు క్లబ్ సభ్యులు,పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్ఎల్ఎన్ స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ రవీంద్ర రెడ్డి, లయన్ రాజేంద్ర ప్రసాద్, లయన్ హరి కృష్ణ, లయన్ రత్నయ్య, లయన్ మణి, లయన్ కావేరి, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేసినారు. సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో కూడ వందేమాతరం 150వ సంవత్సరం సందర్భంగా పాఠశాల కార్యదర్శి, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యాంసుందరరావు( మయూరి శ్యామ్ యాదవ్ ) మాట్లాడుతూ విద్యార్థులకు వందేమాతరం ఉద్యమం గురించి మరియు ప్రతి ఒక్కరూ దేశభక్తిని చిన్నప్పుడునుంచే పెంపొందించు కోవాలని తెలిపారు. అలాగే సంచాలిత సమితి సహకారదర్శి యస్ వి యల్ ప్రసాద్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గూడూరు నగరం ప్రచారక్ వరదా రెడ్డి, ప్రధానచార్యులు వి రంగనాయకులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొని వందేమాతరం గీతం ఆలపించి విజయవంతం చేశారు.

## రాజరాజేశ్వరి దేవస్థానంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు జడ్పీ హైస్కూల్ రోడ్డు వద్దా వెలసి ఉన్న శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవస్థానంలో అమ్మవారికి పంచామృత అభిషేకం మరియు విశేష పూజలు జరిగాయి. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశారపు సురేష్ కుమార్ రెడ్డి శైలజ దాతలుగా వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ప్రతిభ చాటిన మెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు

**– ఆటోమేటిక్ బైక్ స్టాండ్ ప్రాజెక్టుకు జిల్లాస్థాయిలో నాలుగో స్థానం**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** నైపుణ్యాల శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో గురువారం తిరుపతిలో నిర్వహించిన ప్రతిభా పోటీల కార్యక్రమంలో చిట్టమూరు మండలం మెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆటోమేటిక్ బైక్ స్టాండ్ ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు.విద్యలో జిల్లాలోనే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలు,ర్యాంకు లతో మొదటి స్థానం సంపాదించుకున్న విద్యార్థులు, ఆటోమోటివ్ రంగంలో సైతం ప్రతిభ చాటి జిల్లాలోనే నాలుగవ స్థానం సాధించి సత్తా చాటారు. సాంకేతిక రంగంలోనూ తగ్గేదేలేదంటూ ప్రతిభ చాటి శభాష్ అనిపించుకున్నారు. పాఠశాల సమీపంలో బైక్ స్టాండ్ సరిగా తీయకపోవడంతో జరిగిన ప్రమాదాలే ప్రేరణగా ఈ ప్రాజెక్టునురూపొందించారు. ప్రస్తుతం మోటార్ బైక్ కంపెనీలుసెన్సార్ ఆధారిత స్టాండ్ సిస్టమ్ ప్రవేశపెట్టినా, అవి సక్రమంగా పనిచేయకపోవడం, వాహనదారులు కొందరు డైరెక్ట్‌గా కనెక్ట్ చేయడం,బైకు పార్కింగ్ నుండి బయలుదేరే సమయంలో స్టాండ్ తీయకుండా హడావిడిగా ప్రయాణాలు కొనసాగించడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు బారిన పడకుండా బైక్ స్టార్ట్ చేసినప్పుడు స్టాండ్ ఆటోమేటిక్‌గా లిఫ్ట్ అవ్వడం,బైక్ ఆఫ్ చేసినప్పుడు స్టాండ్ స్వయంగా డౌన్ అవ్వడం వంటి స్మార్ట్ మెకానిజం రూపొందించారు. పాఠశాలకు చెందిన డి శిరీష్మాకె భావన శ్రీ.వి జ్యోతి స్వరూప్ లు ఈ ప్రాజెక్టును రూపొందించి,ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, ట్రైనర్ వంశీలు ఉన్నత స్థాయిలో సైతం రాణించేలా ప్రతిభ కనబరచాలని అభినందించారు.



# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని వస్తే చర్యలు తప్పవు
- పల్లెవెలుగు బస్సులను సర్వీసు రోడ్‌లో నడపాలి
- సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నాని





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ప్రజలు ప్రజా వేదికలో సమర్పించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని రాకుండా అధికారులు చూసుకోవాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. శుక్రవారం చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎమ్మెల్యే నాని కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తహశీల్దార్ నూతన భవనాన్ని పరిశీలించారు. సంవత్సరాలగా అసంపూర్తిగా ఉండటంపై ఆయన అసహనం వ్యక్తం వేశారు. వెంటనే పనులు పూర్తి చేయాలని గుత్తేదారిని ఎమ్మెల్యే ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు పరిష్కారం చూపాలని అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. కోర్టులో ఉన్న భూ సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు.మండలంలోని గ్రామాల నుండి వచ్చిన అర్జీలు ఇంటి పట్టాలు, డ్రైనేజీ, సిసి రోడ్లు సమస్యలపై అధికారులు త్వరితగతిన పరిష్కరించి, న్యాయం చేయాలని ఆయన అధికారం కోరారు. ఆర్టీసీ అధికారులపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు రావడంతో పుంగనూరు, తిరుపతి డిపో మేనేజర్లతో ఎమ్మెల్యే నాని మాట్లాడారు. పల్లెవెలుగు బస్సులు పుంగనూరు, తిరుపతి జాతీయ రహదారిలో వెళుతున్నాయని వాటిని సర్వీస్ రోడ్లలో ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి పుంగునూరు, తిరుపతి మంగళం డిపో మేనేజర్లను ఎమ్మెల్యే ఆదేశించారు.సర్వీసు రోడ్ లో వెళ్లి గ్రామాలవద్ద కచ్చితంగా నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆర్టీసీ అధికారులకు కోరారు . అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా వ్యవహరించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ర్యాలీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో అన్ని మండలాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో క్యాన్సర్ అవగాహన ర్యాలీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని తెలిపారు. నోటిలో, స్తనంలో, గర్భాశయ ముఖ భాగంలో క్యాన్సర్‌లను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమవుతాయని వివరించారు, ఆలస్యంగా గుర్తిస్తే కీమో అండ్ రేడియో థెరపీ వంటి చికిత్స తీసుకోవలసి రావడం , తీరి నయం చేయలేని స్థితి లో ఉండడం లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని, ముఖ్యంగా 18 ఏళ్ళు పైబడిన మహిళలు పురుషులు ఇంటింటికి వచి స్క్రీనింగ్ చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి స్క్రీనింగ్ చేయించుకోవాలని, సమీప ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. బాలకృష్ణ నాయక్, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్, యూపీహెచ్ సి డాక్టర్లు ,సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### మండల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ అధికారులతో

## సమావేశం నిర్వహించిన ఎంఈఓ



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు క్లస్టర్ అధికారులతో శుక్రవారం తడ మండల విద్యాశాఖ అధికారులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం10వ తరగతి విద్యార్థుల సిలబస్ ను వెంటనే పూర్తి చేయాలని, గ్రీన్ పాస్పోర్ట్ సెల్ఫీ ఫోటో అప్లోడ్ చేయాలి పోర్ట్ ల్ నందు జాదు పితార కిట్స్ అందరికీ అందజేయడం జరుగుతున్నది జిల్లా నుంచి గురువారం రోజున వచ్చి ఉన్నవి అని తెలిపారు. ముఖ్యంగా ప్రతిరోజు టీచర్, హాజరు స్టూడెంట్ హాజరు నిర్ణీత సమయంలో వేయాలని,ఐ గాట్ కర్మయోగి నందు కోర్సులు అందరూ నెలకు 3 వంతున చేయాలని తెలియజేయడం కనీసం 30 చేసి ఉండాలని, క్యాలెండర్ ప్రకారం నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేసి ఉండాలని, పదో తరగతి సిలబస్ ఈనెలఖరుకు పూర్తి చేయాలని, 9వ తరగతి సిలబస్ ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేసి ఉండాలని, ఎస్ ఏ 1 పరీక్షలకు విద్యార్థులు అందర్నీ సన్నద్ధులు చేయాలని, బడిబయట పిల్లలందరినీ బడి యొక్క నోటీస్ బోర్డ్ నందు ఉంచాలని, పిల్లలు లేని ఎడల నోటీసు బోర్డు నందు బడిబయట పిల్లలు లేరు అని తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు క్లస్టర్లు పాల్గొన్నారు.

## టేకుమంద గ్రామ పంచాయతీలో కోటి సంతకాల సేకరణ



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యం మండలం కు చెందిన కీరమంద, కోదల మదుగు, టేకు మంద గ్రామపంచాయతీలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ మరియు రచ్చ బండ గ్రామపంచాయతీ కమిటీ లు వేసిన పూతలపట్టు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్, ఆధ్వర్యంలో కీరమంద, కోదల మదుగు, టేకుమంద, గ్రామాల్లో ప్రజలు భారీగా తరలివచ్చి సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ పంచాయతీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ, గ్రామస్తులు స్వచ్ఛందంగా సంతకాలు చేసి ప్రజా ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, పలమనేర్ మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షులు మరియు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా,సింగిల్ విండో మాజీ చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, మొగిలి సర్పంచ్ మనోహరీ శేఖర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.సెల్ కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జయశంకర్,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పొలాక్షి రెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు రెడ్డప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజా, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, కీరమంద సర్పంచ్ రాజా, ఎంపిటిసి రవి,స్థానిక నాయకులు సాంబయ్య, నరసింహులు, త్యాగరాజులు, చిన్నబ్బ, రెడ్డప్ప,తులసి ప్రకాష్,సోమశేఖర్, టేకుమంద ఎంపిటిసి మానస, ఇంచార్జ్ సర్పంచ్ అమరావతి రాములు, ప్రకాష్ గౌడ్, రామ్మూర్తి,సుభరత్నం,వార్డు సభ్యులు గ్రామస్తులు కోదలమదుగు మాజీ సర్పంచ్ రమేష్,దేవేందర, సంపత్, అపదొర్తి శ్రీనివాసులు,సురేష్, పార్టీ కార్యకర్తలు, అభిమాను లు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- తిరుమలలో అనధికార హాకర్లను తొలగించండి..
- షాపులు, లైసెన్సులు, ఇళ్ల ప్రొసీడింగ్స్ రెన్యువల్స్ చేయండి.
- తిరుమల పరిరక్షణ సైన్యం నాయకుడు కోలా లక్ష్మీపతి

# ముఖ్యమంత్రి ఆదేశించినా కొండపై ప్రక్షాళన చేయరా..?




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుమల కొండపై రాజకీయ పార్టీల అండదండలతో దాదాపు 500 మంది అనధికార హాకర్లు తట్టలు పెట్టుకుని అక్రమ వ్యాపారాలు చేసుకుంటున్నారని,వీరందరి వల్ల నిజమైన తిరుమల స్థానికులకు జీవనోపాధి దెబ్బతింటోందని దీంతోపాటు తిరుమలలో శాంతిభద్రతల సమస్య కూడా ఏర్పడుతోందని వెంటనే ఈ అక్రమ తట్టలను తొలగించాలని తిరుమల పరిరక్షణ సైన్యం నాయకుడు కోలా లక్ష్మీపతి టిటిడి అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో స్థానిక నాయకులు వి. కృష్ణ,పి. వాసుదేవన్,ఏ.ముని వెంకటయ్య,డి.రామచంద్రయ్య,పి. త్రిలోక్ కుమార్,వై.భాస్కర్, సి.పురుషోత్తం,ఎం.వేలాయుధం, తదితరులతోకలిసి ఆయన మాట్లాడారు. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం దరఖాస్తులు ఇచ్చినందున ఆరేళ్లుగా 151 మంది స్థానికేతరులు, హాకరులు టీటీడీ అనుమతి లేకుండా టిటిడి కి రూపాయి చెల్లించకుండా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని ఇందులో స్థానికులను మినహాయించి స్థానికేతరులు అందరినీ తిరుమల నుండి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుమల సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుమల పరిరక్షణ సైన్యం తరపున ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే దీనిపై చర్యలు తీసుకొని తిరుమల స్థానికుల హక్కులు కాపాడాలిందిగా కొండపై అనధికారిక హాకరులను తొలగించాలని ఆదేశిస్తూ టీటీడీ ఈవోకు ముఖ్యమంత్రి కార్యాలయం లేఖ రాసింది.ఈ లేఖను తిరుమల పరిరక్షణ సైన్యం నాయకులు కోలా లక్ష్మీపతి మీడియాకు విడుదల చేశారు.దీనిపై ఇప్పటికైనా టిటిడి ఉన్నతాధికారులు స్పందించి అనధికారిక తట్టలను తొలగించేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి స్థానికుల సహకారంతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తిరుమలలో దుకాణాలు హాకర్ లైసెన్సులు బాలాజీ నగర్ లో ఇల్లు స్థానికులకు మాత్రమే స్థలాలు తీసుకున్న సందర్భంగా ప్రత్యామ్నాయ పునరావాసం కింద ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో టీటీడీ ఉన్నతాధికారులు తిరుమల సంప్రదాయ నిబంధనలను పాటించారని ప్రస్తుతం ఉన్న అధికారులు ఈ నిబంధనలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం రాజకీయ ఒత్తిడిలకు లోబడి దుకాణాలు లైసెన్సులు ఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. అలాగే టిటిడి ఉద్యోగాలలో 15 శాతం స్థానిక కోటాను అమలు చేయాలని డిమాండ్ చేశారు.దీంతో పాటుగా కొండపై టీటీడీ అనుమతితో నడుస్తున్న 1120 దుకాణాలు,720 హాకరు లైసెన్సులు, 1064 బాలాజీ నగర్ లోని ఇండ్లు, ప్రతి మూడేళ్లకోసారి ప్రొసీడింగ్స్ ను రెన్యువల్ చేయాల్సిన బాధ్యతను విస్మరించిందన్నారు.ఫిబ్రవరి నెల ఆఖరిలోనే వీటన్నింటినీ రెన్యువల్ చేయాల్సిన టిటిడి అధికారులు నవంబరు మాసం దాటుతున్న..దాన్ని పట్టించుకోకుండా.. అనధికారిక హాకరులను సమస్యలను బోర్డు అజెండాలో చేర్చి వారికి ఏదో విధంగా లైసెన్సులు మంజూరు చేయాలనే ఉత్సాహం చూపిస్తున్నారని రెవెన్యూ పంచాయతీ అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న స్థానికులకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అలాగే ఇంటింటికి నీటి కొళాయి కనెక్షన్ అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇంటింటికి స్లాబులు వేయిస్తామని చిరంజీవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 129 ఇళ్లకు మాత్రమే వేసి ఆపేశారన్నారు.ఇరుకు రోడ్లలో చాలీచాలని ఇళ్లలో కుటుంబ సభ్యులు పెరిగినప్పటికీ తిరుమల స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల పరిష్కారం పై తిరుమల పంచాయితీ ఈవో అయినటువంటి టీటీడీ ఈవో దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే గురజాల చొరవతో అడవిచేనుకు మూడు దశాబ్దాల తర్వాత ఆర్టీసీ బస్సు..

## – అభివృద్ధి పనులకు భూమి పూజ, ఆర్టీసీ బస్సులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే







**గుడిపాల, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చొరవతో గుడిపాల మండలంలోని అడవిచేను గ్రామానికి మూడు దశాబ్దాల తర్వాత ఆర్టీసీ బస్సు వచ్చింది. శుక్రవారం గుడిపాల మండలం పర్యటనలో భాగంగా చిత్తూరు – అడవిచేను ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, గ్రామస్తులతో కలిసి పూజ చేసి ప్రారంభించారు. గత 30 ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిసర గ్రామాల ప్రజలకు ఆర్టీసీ బస్సు ఏర్పాటుతో ఎంతో స్వాంతన చేకూరింది. తమ కలను నెరవేరుస్తూ బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. అంతకుముందు బొమ్మసముద్రం క్రాస్‌లో గొల్లమడుగు, పానాటూరు ఆర్టీసీ బస్సు సర్వీసును పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో పాటు బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ..**

మండలంలోని వెంగమాంబ పురం, గట్రాళ్లమిట్ట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా పునాది రాళ్లు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిని అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం గ్రామాల్లో కనీసం సిమెంట్ రోడ్లు వేయలేదని, అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, మండల తెదేపా అధ్యక్షులు సుబ్బారాయుడు, ఉపాధ్యక్షులు ధనసింగ్, ప్రధాన కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం, సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, తెదేపా అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు, తెదేపా నాయకులు బాలాజీ నాయుడు, అనిల్ కుమార్, సుమతి, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వందేమాతర గీతానికి 150 ఏళ్ళు : ఎంపిడిఓ

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయ్యాయని ఎంపిడిఓ ప్రమీలరాణి అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన పెళ్లకూరు నందు పాఠశాల విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రమీలరాణి మాట్లాడు తూ వందేమాతరం విశిష్టతను తెలియజేశారు "వందేమాతరం" అంటే "తల్లిదేశానికి నమస్కారం" అనే అర్థం అని అన్నారు, భారతదేశ స్వాతంత్ర సమరంలో ఈ గీతం ఎంతగానో ఉపయోగపడింది ఈ గీతంలో మన భారతమాతను పచ్చని పంటలతో నిండిన నదినీటితో సంపన్నమైనదని చల్లని గాలులు వీచే పవిత్ర భూమిపూల సుగంధంతో, ప్రకృతి అందాలతో మెరిసేది మధురమైన భాషలు మాట్లాడే ప్రజలతో నిండినది అని వర్ణించారు దేశం మనకు ఆనందం, శాంతి, వరాలు ఇచ్చే తల్లిలా ఉందని ఈ గీతం చెప్తుంది.అందుకే ప్రతి భారతీయుడు గర్వంగా ఈ గేయం పాడాలి అని సూచించారు. బకించంద్ర చటర్జీ రాసిన ఈ దేశభక్తి గీతం ఎంతో ప్రచుర్యం పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ, విద్యా శాఖ అధికారులు వెంకటేశ్వర్లు, మించల శంకరయ్య, ఏ.పీ.ఎం హేమ మాలిని,ఉపాధి హామీ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో నాగమల్లి వినయ్ కుమార్




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ అభివృద్ధి సభ్యులు వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ పై విజయం అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఉచితంగా పేదలకు సహాయం చేస్తుందని శ్రీకాళహస్తి లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మరింతగా ముందడుగు వేసి హాస్పిటల్ ను అభివృద్ధి చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం కొనతనేరి పంచాయితీ గురప్పనాయుడు కండ్రిగ గ్రామంలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కొనతనేరి గ్రామానికి చెందిన చెరుకూరి మునెమ్మకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావీళ్ళ మునిరాజా నాయుడు, యూనిట్ ఇన్చార్జి లెక్కల మురళీ నాయుడు, బూత్ ఇంచార్జి భాస్కరయ్య, క్లస్టర్ ఇంచార్జి కొన్నలి రమేష్, సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, దావుళ రామానాయుడు, చోడవరం చంద్రారెడ్డి, మహిళా అధ్యక్షురాలు సుమతి, గోగినేని కుమారి, గ్రామస్థులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కొట్టే సాయి ప్రసాద్ భేటీ
## దేవస్థానం అభివృద్ధిపై చర్చ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ని శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మ వార్ల చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలు సమస్యలపై కలెక్టర్ తో చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత కాపాడుకోవాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థలలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో విద్యార్థులు జాతీయ సమైక్యతను కాపాడుకోవాలని, ఉన్నత ఆశయాలతో ముందుకెళ్లాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప గారు తెలిపారు. %ూ×% రమేష్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తుమందులు డ్రగ్స్ లాంటి విషయాలకు దూరంగా ఉండాలని తెలిపారు పాఠశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో ఈ వందేమాతరం నినాదం నిద్ర లేకుండా చేసిందని, ఈ నినాదం భారతదేశం నుండి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టె%శీ%దుకు దోహదం చేసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల డైరెక్టర్లు జీ ధనంజయ రెడ్డి, ఎస్ వెంకటేష్ ,ఏ పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ , వైస్ ప్రిన్సిపాల్ దుర్గా భవాని, హై స్కూల్ హెచ్ఎం లతా మరియు అధ్యాపక బృందం రాజశేఖర్, శేఖర్ శోభన్ బాబు,అను, శరవణ, పృథ్వి, భూపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మేజర్ న్యూస్:** పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహానిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. మధురానగర్ కు చెందిన భ్రమరాంబ కు ఒకటిన్నర లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. అలాగే మధురానగర్ కే చెందిన గణేష్ కు నలభై ఆరువేల యాభై ఒక్క రూపాయల చెక్కును ఆయన భార్యకు ఎమ్మెల్యే అందించారు. ఎల్ బి నగర్ కు చెందిన ప్రేమ్ కుమార్ కు లక్షా డెబ్బై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయల చెక్కు రాగా దాన్ని ఆయన కూన కుమారునికి ఎమ్మెల్యే అందించారు. అలాగే ఎల్ బి నగర్ కే చెందిన మణికంఠ కు యాభై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్, జానకిరామ రెడ్డి, రాజేష్ అచ్చారి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మేజర్ న్యూస్:** శివజ్యోతి నగర్ నుంచి జీవకోనకు వెళ్లే రోడ్డును మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది శుక్రవారం ఉదయం మే సేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాన్ని స్థానికులు అడ్డు కున్నారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. రోడ్డు మూసి వేస్తే తాము చాలా దూరం చుట్టుకుని వెళ్లాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాము రోడ్డు మూసేందుకు చర్యలు చేపట్టినట్లు వర్క్ ఇన్స్పెక్టర్ కరుణ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్ళే అవకాశం ఉందా అని ఎమ్మెల్యే ఆరా తీయగా కమిషనర్ మౌర్య విదేశీ పర్యటనలో ఉన్నారని ఆమె రాగానే సాధ్యాసాధ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. అయితే శివజ్యోతి నగర్ నుంచి జీవకోనకు వెళ్లేందుకు కరుమారియమ్మ గుడి రోడ్డు ఉన్నా అది ఇరుకుగా ఉందని ఎమ్మెల్యే కి ఆ మార్గాన్ని చూపించి స్థానికులు వివరించారు. నిత్యం వందలాది మంది వినియోగించే రోడ్డు ను వాడుకునేందుకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు.

# వందేమాతరంతో మార్మోగిన చిత్తూరు జిల్లా



**బంకిమ్ చంద్ర చటర్జీ రచనకు 150 ఏళ్లు... విద్యార్థులు, పోలీసులు, ప్రజలు ఏకస్వరంగా దేశభక్తి గీతం ఆలాపన**

**చిత్తూరుక్రైమ్, మేజర్ న్యూస్:** భారత జాతీయ గీతం "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిత్తూరు జిల్లా అంతటా ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చిత్తూరు పట్టణంలోని గాంధీ కూడలి వద్ద శుక్రవారం ఉదయం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులు, ప్రజలు కలిసి దేశభక్తి జ్వాలలు రగిలించారు. సుమారు 1000 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఏకకంఠంతో "వందేమాతరం"ను ఆలపించగా, ఆ గీత ధ్వనులతో చిత్తూరు పట్టణం మార్మోగిపోయింది. గాలిలో ఎగురుతున్న జాతీయ పతాకాలు, విద్యార్థుల దేశభక్తి నినాదాలు, పోలీసు బ్యాండ్స్ సంగీతం... ఆ క్షణాలు దేశభక్తి స్ఫూర్తితో నిండిపోయాయి.

**వందేమాతరం మన దేశ గౌరవానికి ప్రతీక"**

**అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు**

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ...వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదు, అది భారతీయుల గుండెల్లో దేశభక్తిని మేల్కొలిపే నినాదం. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం స్వాతంత్ర్య ఉద్యమానికి మూలాధారం. కోట్లాది భారతీయుల్లో త్యాగస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం నింపిన ఈ పాట మన దేశ ఐక్యతకు ప్రతీక" అని అన్నారు. ఈ రోజు విద్యార్థులు, పోలీసులు, ప్రజలు కలిసి వందేమాతరం ఆలపించడం ద్వారా దేశ ఏకతను ప్రతిబింబించారు. ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క స్ఫూర్తిని అర్థం చేసుకుని దేశ సేవలో భాగస్వామి కావాలి. వందేమాతరం పాడినప్పుడు మన హృదయం గర్వంతో నిండాలి, ఎందుకంటే అది మన భారతీయతకు ప్రతీక" అని పిలుపునిచ్చారు.

**దేశభక్తి జ్వాలలు రగిలించిన చిత్తూరు**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాలతో, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో జరిగింది. విద్యార్థులు, పోలీసు సిబ్బంది జాతీయ పతాకాలతో గాంధీ కూడలి చుట్టూ ప్రదర్శన నిర్వహించి, "జై హింద్", "వందేమాతరం" నినాదాలతో ఆకాశాన్నంటారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, విద్యాసంస్థల్లో కూడా వందేమాతరం గీతం ఏకస్వరంగా ఆలపించబడింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్, ఏఆర్ డీఎస్పీ శ్రీ మహబూబ్ బాషా,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య, మహిళా స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, ఆర్.ఐ. వీరేశ్, చిత్తూరు మేయర్ శ్రీమతి అముద, చిత్తూరు చుడా చైర్‌పర్సన్ శ్రీమతి కటారి హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**





**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదలను అరికట్టలనే ముఖ్య ఉద్యేసంతో ఆధునిక పరికరాలను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., చేతుల మీదుగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ), నూతన శ్వాస విశ్లేషక పరికరాలు పంపిణీని చేశారు. మద్యం సేవించి వాహనం నడపకండి ృ మీ ప్రాణం మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలకూ ప్రమాదం అనే నినాదంతో ప్రతి వాహనాన్ని తనికీలను చేస్తూ బ్రీత్ అనలైజర్ పరికరాలు, ప్రతి పోలీస్ అధికారి వద్ద తప్పనిసరిగా ఈ పరికరాలు ఉండేటట్లు చర్యలు తీసుకొని తాగి వాహనం నడిపితే ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు. ట్రాఫిక్ పోలీసుల తనిఖీలకు సహకరించండి. ప్రమాదాన్ని గమనిస్తే వెంటనే 112 కు కాల్ చేయండి అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, మద్యం సేవించి వాహనాలు నడపడం పై కఠిన చర్యలు తీసుకోవడానికి,ఈ సాంకేతిక పరికరాలతో గ్రామీణ పోలీస్ స్టేషన్ నుండి నగర ప్రాంతాల వరకు ప్రతి పోలీస్ అధికారికి హైవే మొబైల్, రాత్రి గస్తీ తిరిగే వారికి కూడా ఇచ్చి నిరంతర తనిఖీలు జరిపి, త్రాగి వాహనం నడపే చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు అమలు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సంజీవ్ ఎంటిఓ రాజశేఖర్ ప్రతి సబ్‌డివిజన్ నుండి ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. పరికరాల పంపిణీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ "ప్రజల ప్రాణ రక్షణ పోలీస్ వారి మొదటి బాధ్యత. మద్యం సేవించి వాహనాలు నడపడం ఒక తీవ్రమైన నేరం. కొత్త బ్రెత్ అనలైజర్లు ఆధునిక సాంకేతికతతో ఉండటం వలన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత సమర్ధవంతంగా జరుగుతాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఈ పరికరాలతో తనిఖీలు నిర్వహిస్తారు ఎక్కడైనా త్రాగి వాహనాలు నడపడం, లేదా ఆకతాయి చేష్టలు చేయడం గాని జరిగితే సాంకేతిక పరమైన ఆధారాలతో కఠినమైన శిక్షలు అమలు పరిచేవిదంగా చేయడం జరుగుతుందని ప్రజల సహకారంతో రోడ్డు భద్రతను మరింత ముందుకు తీసుకెళ్తామని " జిల్లా ఎస్పి తెలిపారు.




## మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన తిరుమల ఆదర్శ విద్యాభవన్

**పెనుమూరు, మేజర్ న్యూస్** మండల స్థాయిలో జన విజ్ఞాన వేదికలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో పెనుమూరు తిరుమల ఆదర్శ విద్యా భవన్ విద్యార్థులు మండల స్థాయి ర్యాంకును కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. ద్రాక్షాన్ని తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన చెకుమికి టాలెంట్ టెస్టుల్లో 8,9,10, విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని. ఈ పోటీలలో మండల స్థాయిలో ర్యాంకులను తమ విద్యార్థులు కైవసం చేసుకున్న అన్నారు. తమ పాఠశాలకు చెందిన 8 తరగతి విద్యార్థి బి శశి ప్రియ,9 తరగతి విద్యార్థి సి భవ్య,10 తరగతి విద్యార్థి పి మహిత్, లు పోటీలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి మండల స్థాయి ర్యాంకును సాధించారని గెలుపొందిన విద్యార్థులు , ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అల్మాస్ బేగం, జ్యోతి కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా స్థాయిలో భైరాగిపట్టెలోని సీపీఐ కార్యాలయంలో విద్యార్థులకు జరిగిన నైపుణ్య పోటీలు ప్రశంసనీయమన్నారు. ఇందులో జిల్లాలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను డీఈ ఓ కేవీఎన్ కుమార్ సందర్శించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులలోని ప్రతిభను, నైపుణ్యాశక్తిని వెలికితీయ్యడమే ఇలాంటి పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్** నవంబర్ 7వ తేదీ 2025 ఈనాడు క్యాన్సర్ అవేర్నెస్ డే క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఈ యుగంధర్ సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు విచ్చేసి ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు తన విలువైన సందేశాన్ని మరియు కాన్సర్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఏ ఏ వయసులో ఎలాంటి క్యాన్సర్ వ్యాధులు సంభవించునో తెలియజేసి అందుకు తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు ఏమి ఏమని డాక్టర్ విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కిషోర్ మాట్లాడుతూ "చదువుకున్న విద్యార్థినులుగా మీ పరిసర ప్రాంతాల్లోనూ మీ ఇళ్ళలోనూ ఎవరికైనా ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించి క్యాన్సర్ వ్యాధి ఎక్కువ కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని" చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్.రెడ్డి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ మరియు మిగిలిన కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# వికసిత్ భారత్‌కు నాంది కావాలి

**దేశాభివృద్ధికి వర్సిటీలు పట్టుకొమ్మలు**
**నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** దేశాభివృద్ధికి యూనివర్సిటీలు పట్టుకొమ్మలని, శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేయడవలో వర్సిటీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, 2047వికసిత్ భారత్ కు నాంది కావాలని నీతిఅయోగ్ సభ్యులు, జేఎనీయూ ఛాన్సలర్ డాక్టర్ వీకే సర్వసత్ పిలుపునిచ్చారు. ఎస్వీయూ, సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సెనేట్ హాల్ వేదికగా ది ఇంజన్ ఆఫ్ వికసిత్ భారత్-2047 అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, డిజిటల్ వ్యవస్థ నిర్వహణ, పారిశ్రామిక అభివృద్ధి, పరిశోధలనకు పెద్ద పీట, పర్యావరణ పరిరక్షణ వంటివి దేశాభివృద్ధికి మూల స్తంభాలని పేర్కొన్నారు. దేశ మేధో సంపత్తి తీరం దాటి విదేశాలకు తరలి వెల్లడం బాధకలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్వీయూ వీసీ నర్సింగరావు మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ఎస్వీయూ ముందుకు వెళ్లుతోందని, ఇందులో భాగంగా నూతన పరిశోధనలకు, నాణ్యమైన విద్యాబోధనపై దృష్టి సారించామని తెలిపారు. మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ మాట్లాడుతూ పరిశోధనలకు వరకు రాష్ట్ర విశ్వవిద్యాలయాల కూడా నిధులు కేటాయించాలని, అప్పుడే పరిశోధనలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎఎస్ కార్యదర్శి డాక్టర్ టి నారాయణరావు, వర్సిటీ రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డీన్ ఆచార్య చంద్రాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్ఎస్ఎస్ కో- కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ, అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వృద్ధులు.. వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రస్తుతం చలి అధికంగా ఉండటం వల్ల ఎంతోమంది నిరాశ్రయులు చలికి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతూ, దాతల కోసం ఎదురుచూస్తున్నరు. అటువంటి తరుణంలో ఈ విషయాన్ని గమనించిన కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు శుక్రవారం దాదాపు 55మంది నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్ దగ్గర, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పలు ప్రాంతాలలో ఉన్న నిరుపేదలు, యాచకులకు దగ్గరుండి దుప్పట్లను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు మాట్లాడుతూ కుప్పంలో చలి తీవ్రత ఎక్కువగా ఉందని చాలా నిరుపేదలు, యాచకులు దప్పట్లు లేక రోడ్డు పక్కన చలిలోనే నిద్రిస్తున్నారని వారికి సొసైటీ తరపున ఈ కార్యక్రమం ద్వారా దుప్పట్లు అందించామని చెప్పారు. గతనెల చలికోట్లు పంపిణీ చేశామన్నారు. ఈ వారం దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరి కొంతమందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా తమ సొసైటీ పనిచేస్తుందన్నారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, మతీన్, గని, ఫైరోజ్, సురేష్, కృష్ణ, సోము, ఖలీమ్, చంద్ర, రాజువేల్, గురు స్వామి, ఇస్మాయిల్, పటేల్ బాబు, సంతోష్, నూరు, కృష్ణ చారి, అల్తాఫ్, మిస్టర్ ఆర్కె మొబైల్ రఫీక్, వినోద్, లాలు, అజీమ్, సంతోష్ పాల్గొన్నారు.



## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరుగాయి. శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఆర్‌పిబిఎస్ ఉన్నత పాఠశాల, బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల, తొండమనాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ జెండా వందనం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని అందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఎంతగానో దోహదం చేస్తుందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవా భావంతో మెలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, గైడ్ కెప్టన్లు పద్మావతి, మధుమతి, సరిత స్కౌట్ మాస్టర్లు వెంకటాద్రి, మహేంద్ర, జయసింహ, విద్యా సాగర్, చంద్ర, మణికంఠ పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగానిపల్లి పంచాయతీ లోబండి దేవన్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం మాజీ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రమేష్ బాబు సేవలకు డిఇఓ ప్రశంస పత్రం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో 30సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలో వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులను చేర్పించి, వారిని సమాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తూ, నిస్వార్థంగా సేవలు అందిస్తున్న జిల్లా రోవర్ కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబును జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్.కుమార్ ప్రశంసించారు. తిరుచానూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫౌండేషన్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ పాల్గొన్నారు.



## వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి

**తడ, మేజర్‌న్యూస్:** వందేమాతర గీతం గురువారం నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా తడ మండల ఎంఈఓ-1, ఎంఈఓ-2 వందేమాతరం గీతాలాపన వేడుక కు మండల పరిధిలోని చిన్నమాంబట్టు జడ్పీ హైస్కూల్‌కు విచ్చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలకించరు అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఇంట్రాక్ట్ కావడం జరిగింది ఇందులో భాగంగా సిలబస్, ప్రత్యేకత తరగతుల నిర్వహణ, ఎస్ఏ 1 పరీక్షల ప్రిపరేషన్, మొదలగు వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో అందరూ బాగా చదివి మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అనిత ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మండలంలోని పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో భాగంగా గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మందులో మాత్రలు సరఫరా చేసే వారిని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అడగగా వైద్య ఆరోగ్య సిబ్బంది అధికారులు స్పందిస్తూ మందుల కొరతతో ఇబ్బంది పడుతున్నామని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సత్వర చర్యలు చేపడతామన్నారు. పాపిరెడ్డిపల్లిలో కాలువ నిర్మాణం జరగకూడదని అధికారుల అండదండలతో కూటమి ప్రభుత్వ నాయకులు చర్యలకు చేస్తున్న నిరసనగా పాపిరెడ్డిపల్లి ఎంపీటీసీ భారతి, గ్రామ సర్పంచ్ పార్థసారధి రెడ్డి సభను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మండల ఎంపీడీవో తహసిల్దార్ స్పందిస్తూ తాము నూతనంగా బాధ్యతలు స్వీకరించామని, త్వరలోనే గ్రామాన్ని సందర్శించి సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న లేఅవుట్లో కొందరు అక్రమాల్లో చేపడుతున్నారని చర్యలు తీసుకోవాలని పెద్ద కాలవ సర్పంచ్ ఏకాంబరం అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పెద్దదామరగుంట గ్రామంలో ఎంపీపీ పాఠశాల వర్షపు నీటికి ఊరుస్తోందని అధికారుల చర్యలు చేపట్టాలని వెజ్జు పల్లి సర్పంచ్ హరి ప్రసాద్ రెడ్డి కోరారు. పలు సమస్యలు ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా వీటన్నిటిని రికార్డు చేసి తదుపరి సర్వసభ్య సమావేశంలోపల సత్వర చర్యలు చేపట్టాలని ఎంపీపీ అనిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్, తహసిల్దార్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబీ, సింగిల్ విండో శ్రీ మెన్ కమిటీ చైర్మన్ మోహన్ నాయుడు, మండల వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## వరదతో నష్టపోయిన ప్రజలను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఓడూరు ఉజ్వలరెడ్డి**

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:**



కేవీబీ.పురంలో పెద్దరాయల చెరువుకు గండి పడింది దీని ప్రభావంతో చెరువులో నీరు రెండు గ్రామాల్లో భారీగా ప్రవహించాయి అకస్మాత్తుగా వచ్చిన వరదల్లో మూగజీవాలైన పశువులు, గొర్రేలు,అలాగే వాహనాలు, వరద ప్రవాహంలో కొట్టుకు పోయాయి మరికొన్ని గ్రామాల్లో పంట పొలాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి, అధికారుల అప్రమత్తతో ప్రాణనష్టం జరగకపోవడం చాలా అదృష్టం ఈ విషయంలో అన్నిశాఖల అధికారులు ముందుజాగ్రత్త తీసుకోన్నందుకు ఆయన వారికి అభినందనలు తెలిపారు అలాగే సర్వస్వం మరియు జీవనాధారం కోల్పోయిన ప్రజలకు, ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి వారి అన్ని విధాలా నాయ్యం జరిగేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వలరెడ్డి మిడియా ద్వార ప్రభుత్వాని కోరారు. అలాగే జిల్లా పరిపాలనా అధికారి, డిఎంహెచ్ఓ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఆచార్య ఎన్జీరంగా జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని ఆయన విగ్రహానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.రెడ్డి శేఖర్, అధ్యాపకులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి, శాస్త్రవేత్తలు సిబ్బంది పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్జీరంగా జయంతిని పురస్కరించుకుని కళాశాల దత్తత గ్రామం చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయతీకి చెందిన రైతులను సత్కరించారు. అసోసియేట్ ఇన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్ మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగానికి వ్యవసాయ సంక్షేమ పథకాల అమలులో పార్లమెంటేరియన్‌గా ఎన్జీరంగా చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. తర్వాత వందేమాతరం గేయ రచన 150 సంవత్సరాలు చేసుకున్న సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి సామూహిక వందేమాతరం గీతాలపన చేశారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పెనుమూరు సామాజి ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. మండల వైద్యాధికారి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా గుర్తిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకుందాం క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందిస్తే నియంత్రణ సాధ్యమేనని ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్యం సేవించడం వంటి దుర అలవాట్లకు దూరంగా ఉండి మిమ్మల్ని మీ కుటుంబాన్ని క్యాన్సర్ నుంచి కాపాడుకోవాలని సూచించారు. అలాగే వందేమాతరం సెలరేషన్" అనేది భారత జాతీయ గేయం "వందేమాతరం" రచించిన 150 సంవత్సరాలను పురస్కరించుకుని, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకలను సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీతేజ,మధు లత, స్వర్ణలత, హెడ్ నర్సు నిర్మలా దేవి, సయ్యద్ ఇర్షాద్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్, సంతోష్ సీనియర్ లాబ్ టెక్నియన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నిత్యావసర వస్తువులు పంపిణీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల కారణంగా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చెంగారెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఆషా సేవా సంస్థ అధ్యక్షుడు డి.జూలియన్ రాజు ఆధ్వర్యంలో "డొనేట్ కార్ట్" సంస్థ సౌజన్యంతో శుక్రవారం గిరిజన కుటుంబాలకు బియ్యము, దుప్పట్లు, పదిరకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. జూలియన్‌రాజు మాట్లాడుతూ ఈ గ్రామంలోని గిరిజనులు చేతివృత్తితో జీవించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గిరిజనులు పనులకు పోలేక ఇబ్బందులు పడడం చూసి డొనేట్ కార్ట్" సంస్థ సహకారంతో తన వంతు సేవా కార్యక్రమం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆషా ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రమేష్ బాబు, ధనుంజయ నాయుడు, శ్రీనివాసులు, బాలరాజు, బాబు, రేణుకమ్మ పాల్గొన్నారు.



## కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోయంగా ముగిసిన చండీయాగం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం (చండీ యాగం) శుక్రవారం వైభవంగా ముగిసింది. నెల రోజుల పాటు జరుగుతున్న హెూమ మహెూత్సవాల్లో భాగంగా అక్టోబర్ 30 నుండి నవంబర్ 07వ తేదీ వరకు చండీయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు చండీ యాగం సమాప్తి, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాభిషేకం, అమ్మవారి మూలవర్లకు కలశాభిషేకం, అలంకరణ, నివేదన మరియు హారతి నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు శ్రీ కపిలేశ్వరస్వామి వారి కలశస్థాపన, పూజ, జపం, హెూమం, నివేదన, హారతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేటి నుండి రుద్ర హెూమం...** శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 08 నుండి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు శ్రీ కపిలేశ్వరస్వామివారి హెూమం (రుద్ర హెూమం) జరుగనుంది. గృహస్తులు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హెూమంలో పాల్గొన వచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు.

## జోయాలుక్కాస్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్ నవంబర్ 7 వ తేది నుండి, చిత్తూరు నగరం ప్రకాశం హై రోడ్ షోరూమ్లో దాని ఐకానిక్ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో ఆంధ్రప్రదేశ్ మెరిపించడానికి సిద్ధంగా ఉందని ఆల్ ఇండియా రిటైల్ హెడ్ రాజేష్ కృష్ణన్ తెలిపారు. శుక్రవారం చిత్తూరు షో రూమ్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ రాజశేఖర్ బాబు హాజరయ్యారు. రాజేష్ కృష్ణన్ మాట్లాడుతూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ ప్రదర్శన వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగు ఆవిష్కరణల మరపురాని వేడుకను వాగ్దానం చేస్తుందన్నారు. ఆకట్టుకునే పెళ్లి నగల సెట్ల నుండి సమకాలీన నిత్య మెరుపుల వరకు, ఈ షోలో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, షో సమయంలో పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. జోయాలు క్కాస్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో వజ్రాల శాశ్వత ఆకర్షణకు నగల డిజైన్లో పరిపూర్ణత పట్ల మా అభిరుచికి మా నివాళి. మా ప్రయాణంలో చిత్తూరుకు ప్రత్యేక స్థానం ఉంది. పండుగల సమయంలో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష అంతకంటే ఎక్కువ విలువైన ప్రతి వజ్రాభరణాల కొనుగోలుపై వినియోగదారులకు ఉచిత బంగారు నాణెం లభిస్తుందన్నారు. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుందని, బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో నవంబర్ 23, 2025 వరకు చిత్తూరులోని జోయాలుక్కాస్, ప్రకాశం హై రోడ్ షోరూమ్‌లో ప్రత్యేకంగా నిర్వహించబడుతుందని చెప్పారు. సందర్శకులను వజ్రాల యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నామని, ఇక్కడ ప్రతి ఆభరణం విలాసం, ప్రేమ శాశ్వతమైన ఆకర్షణ గురించి ఒక కథను చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటి దివ్య మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు డైమండ్ కొనుగోలుదారులకు ఒక గ్రామ్ బంగారు నాణ్యం అందిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ లోనే మొట్టమొదటిగా చిత్తూరులో డైమండ్ సో అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని చిత్తూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.








## బస్టాండ్ సర్కిల్లో వందేమాతర గీతాలాపన

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని, రొంపిచెర్ల గ్రామపంచాయతీ బస్టాండ్ సర్కిల్లో ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని బాలుర, బాలికల, ఉర్దూ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో జాతీయ జెండాను పురవీధులలో ఊరేగించి, ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం బస్టాండ్ సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసి వందేమాతరం గేయాన్ని పాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, బాలుర, బాలికల, ఉర్దూ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, అమర శేఖర్, ఎం.సుజాత, ఉపాధ్యాయులు రఫీ బాష, శ్రీనివాసులు రెడ్డి, లాల్ షా, కళ్యాణి, నాగరాజ, అమరనాయక్, మహేష్ బాబు, గంగాధరం, లీలావతి, రెడ్డెయ్య, రసూల్ ఖాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులనే వాడుదాం... ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** విదేశీ వస్తువులను వాడకుండా స్వదేశీ వస్తువులను వాడాలంటూ





వందేమాతరం ఉత్సవాల్లో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. చంద్రగిరిలోని జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో బంకిం చంద్ర చటోపాధ్యాయ రచించిన లివందేమాతర గీతంకు 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించారు. వందేమాతరం 150వ జయంతి కార్యక్రమంలో వందేమాతరం పూర్తి గీతం పాఠశాల అధ్యాపకులు విద్యార్థినులతో కలసి ఆలపించిన తర్వాత వారందరితో కలసి స్వదేశీ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలతో కలసి బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వెంకటముని, బీజేపీ మండల ప్రెసిడెంట్ కే.మునిరాజు పుష్పాలత పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలలో వందేమాతరం జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి :గాజుల నాగేశ్వరరావు




**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** నైతిక విలువలు లోపించి నేటి సమాజంలో జరుగుతున్న అసాంఘిక పరిణామాలను సరిదిద్దడానికి నేటి తరం విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లి తండ్రులు కూడా బాధ్యత వహించాలని గాజుల నాగేశ్వరరావు సూచించారు. కార్వేటినగరంలోని స్థానిక ప్రధాన పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బోధనలో సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ విద్యార్థులు, యువతలో నైతిక విలువలు లోపించడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అరగొండ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ 2023 జూలై నుంచి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతన సవరణ అమలు చేయడంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వెంటనే మధ్యంతర భృతి (ఐఆర్) 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2009 ముందు నుండి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ మెరుగైన పిఆర్సి ఇస్తామన్నా ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని తెలియజేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజు మాట్లాడుతూవచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐచ్చిక సెలవులు ఉపాధ్యాయులకె కాక విద్యార్థులకు కూడా ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆటు కారు చంద్రశేఖర్, శివ శంకర్, కార్తీక్, వెంకటేశు, సర్దార్, దేవయ్య, గురవయ్య యాదవ్, సురేష్, వేణు, శివాజీ, యుగంధర్ మురుగేశ్, అమర్నాథ్, మునిరాజ, మోహన్ మురళీ, అక్కారి బాబు, పురుషోత్తం, పరంధమ, ధనశేఖర్ రెడ్డి, గుర్రప్ప, జగదీష్, శ్రీనివాసులు, చంద్రచారి, చంద్రశేఖర్, ఈశ్వరయ్య, హమీద్, పయని,న్యాంతుల్ల,శేఖర్, మనోజ్, బలరాం, గుర్రప్ప, హరి, హేమాద్రి, చిరంజీవి, జయలక్ష్మి, సునీత, నాగజ్యోతి పాల్గొన్నారు.

## వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు బిజెపి కేంద్ర, రాష్ట్ర, జిల్లా పార్టీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాల బాలికల ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతరం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని గేయాన్ని పాడించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని 1875 సంవత్సరం నవంబర్ 7వతేది బకించంద్ర చటర్జీ వ్రాసారని, 1896లో రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి పాడారని, దీని యొక్క గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ ఈ దేశ స్వతంత్రాన్ని బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకొని భారతదేశ ప్రజలను బానిసలుగా చూస్తున్న రోజులలో ఈ దేశంలో మతాలను, కులాలను, వేరు వేరు ప్రాంతాల ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమ కోసం ఒక్కతాటిపై తెచ్చేదానికి వందేమాతరం ఒక తారక మంత్రంగా పని చేసిందని గుర్తు చేశారు. అలాంటి వందేమాతరం యొక్క చరిత్రను ఈతరం విద్యార్థులకు తెలుపుటకు 2025 నవంబర్ 7వ తేదీ నుండి సంవత్సరం రోజులపాటు ఈ కార్యక్రమం జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం, విదేశి వస్తువులను తగ్గిస్తాం ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో ఈ దేశ అభివృద్ధిలో, పర్యావరణ పరిరక్షణలో, మాతృభాషను గౌరవించాలన్నారు.



# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

**త్వరలో క్లస్టర్ స్థాయిలో జిల్లా వైద్య బృందానికి ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలు చేపడతాం**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో వైద్యరంగంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా విప్లవాత్మమైన మార్పులను రాష్ట్ర స్థాయిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే కుప్పంలో మంచి ఫలితాలు వస్తున్నాయని కేంద్ర ఆరోగ్య- కుటుంబ సంక్షేమ శాఖలోని పోషకాహార, అనుబంధ ఆరోగ్య సేవల ఉప కమిషనర్ డాక్టర్ జోయా అలీ రిజ్వీ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ కేంద్ర ఆరోగ్య మిషన్ బృందం , జిల్లాలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య రంగంలో వివిధ అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్‌కు కమిటీ బృందం వివరించారు. ఆమె మాటాడుతూ కామన్ రివ్యూ మిషన్ బృందం చిత్తూరు జిల్లాలో నవంబరు 3 నుంచి 7 వరకు, పర్యటించడం జరిగిందని తెలిపారు. తక్కువ ఖర్చులో ఎక్కువ వైద్య సేవలు అందించే లక్ష్యంతో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నేర్వే సెంటర్ మంచి ఫలితాలు సాధించుచున్నదని, రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాలునిర్వహించడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు బాగా చేరువ అయ్యేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రులలో ముఖ్యంగా ఆశాలు ఏఎన్ఎంలు సిహెచ్ఓ లతో వాళ్ళు గ్రామీణులతో విజనరీలో భాగంగా మమేక మవుతున్నారని తెలిపారు. సిబ్బందితో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. నడిగడ్డలోని ఆయుష్మాన్ భారత్ కేంద్రాలను కేంద్ర పరిధిలోని ఆరోగ్యశాఖ సంబంధించిన అధికారుల బృందం తనిఖీ చేయడం జరిగింది కేంద్ర సహాయంతో గ్రామీణ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపైన టీబి, లెప్రసీ, సురక్షిత కాన్పులు, పిల్లలకి అందించిన టీకాలు, అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు ఇచ్చే పోషక ఆహారం, స్కూల్ హెల్త్ లో భాగంగా విద్యార్థులకు రక్తహీనత నివారణ కొరకు అందించే ఐరన్ మందులు, నులిపురుగుల నివారణ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలు సేవలపై సంతృప్తి వ్యక్త చేయడం తెలిపారు, మా కమిటీ బృందానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి తీసుకుని పోయి పలు అంశాలు అమలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు విస్తృతంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని నిరుపేదల అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతున్నాము. త్వరలో క్లస్టర్ స్థాయిలో జిల్లా వైద్య బృందానికి ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్చితా డిఈ, జూనియర్ కన్సల్టెంట్, జాతీయ ఆరోగ్య మిషన్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ శ్రీ హరి కృష్ణన్, కన్సల్టెంట్, ఎన్‌హెచ్ఎం ఫైనాన్స్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డాక్టర్ పార్థవి థాంపీ, రీసెర్చ్ కోఆర్డినేటర్, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థల వనరుల కేంద్రం డాక్టర్ సి.వి.ఎస్. రాయుడు, అసోసియేట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్, ఆంధ్రప్రదేశ్. డాక్టర్ ఎస్. రామచంద్రరావు, అసోసియేట్ ప్రొఫెసర్, రీప్రొడక్టివ్ బయోమెడిసిన్ విభాగం, జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంస్థ స్టేట్ జాయింట్ డైరెక్టర్లు ఎల్‌బిఎస్ హెచ్ దేవి, సతీష్ కుమార్, డాక్టర్ నిర్మల డి. ఎం అండ్ హెచ్ ఓ డా. డి టి సుధారాణి, డి సి హెచ్ ఎస్.పద్మాంజలి, అడిషనల్ డీఎంహెచ్ఓ వెంకటప్రసాద్ డిఐఓ, డిపిఎం, టిబి అధికారి, డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.



## అండర్ 14 బాలబాలికల వాలీబాల్ పోటీలు



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు డివిజన్ అండర్ 14 బాలబాలికల వాలీబాల్ సెలక్షన్ పోటీలు శుక్రవారం గంగవరం మండలం జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ నందు జరిగింది. ఇందులో సదుం,సోమల, పెద్దపంజాని, చౌడేపల్లి, పుంగనూరు, పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వి.కోట మండల టీములు పాల్గొన్నాయి.ఇక్కడ ఎంపిక అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొననున్నారు. కాగా ఈ కార్యక్రమంలో జి.ఎల్.ఎస్.ఫారం పాఠశాల హెచ్ఎం విజయశేఖర్, ఎస్ఎంసీ ఛైర్మన్ రెడ్డెప్ప, ఉపాధ్యాయులు, డివిజన్ పరిధిలోని వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడావిద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం నాగనందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గత ఎనిమిదేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహించిన గురు ప్రసాద్, రామకృష్ణ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పాల్గొని వారి సేవలను కొనియాడి ఇరువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి సరస్వతి, రెండవ మండల విద్యాశాఖ అధికారి శ్రీ గున్నయ్య, ఉపాధ్యాయులు ఆనంద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ అలాగే ఉపాధ్యాయులు జనార్దన్ నాయుడు పాల్గొన్నారు.



## ఘన వ్యర్థాలు నిర్వహణ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ పురపాలక సంఘం మెప్మా ఆర్పిలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెప్మాసిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాలు నిర్వహణ పురపాలక సంఘం లొ ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ శ్రీకాళహస్తిగా తీర్చిదిద్దాలంటే, అందరు చెత్తను వేరు చేసి శ్రీకాళహస్తి మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని కోరారు. స్వచ్ఛత విషయంలో అందరు బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛశ్రీ కాళహస్తిగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా మెప్మా ఆర్. పి లకు ఘన వ్యర్థాలు నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్, ఈ వేస్ట్ నిర్వహణ గురించి మహిళా సంఘాలు పాత్ర గురించి అవగాహన కల్పించారు. వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అని శిక్షణ ఇవ్వడం జరిగింది. యం.యస్.డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాలు పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మెప్మా ఆర్‌పిలు, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది, మెప్మా టౌన్ లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం చొరవతోనైనా మృతురాలి కుటుంబానికి న్యాయం జరగాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతోనైనా మృతురాలి లావణ్య కుటుంబానికి న్యాయం జరగాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం, పులి కంటి శ్రీనివాసులు, కార్యదర్శి మణి, పార్థసారథి విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేర్ పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు అమానుల్లా అధ్యక్షతన బాధితులతో కలిసి సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ మైనర్ బాలిక లావణ్యను మాయ మాటలు చెప్పి ప్రేమ పేరుతో మోసం చేసి ఆమె మరణానికి కారణమైన పెద్దపంజాణి మండలం మారప్పల్లి గ్రామానికి చెందిన మహేందర్ రాజుపై చర్యలు తీసుకోవడానికి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పోలీసులకు పటిష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలా చేయడం వలన భవిష్యత్తులో ఆడపిల్లలు జోలికి రావాలన్నా భయపడే విధంగా చర్యలు ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కేసు పురోగతి సాధించాలంటే అమ్మాయి తల్లిదండ్రులను సాక్షులు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చెట్టంత బిడ్డను కోల్పోయి దుఃఖంలో ఉంటే అలాంటివారు సాక్షులను ఎలా తయారు చేస్తారని ప్రశ్నించారు. ఈ కేసు విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపడానికి, లావణ్య మరణానికి కారకులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గట్టి ఆదేశాలు ఇవ్వాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ, ఆనంద్, వినోద్ కుమార్, హరి, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం బిఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బోగల కృష్ణ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వల్ల అనారోగ్యంతో చనిపోయిన ఆయన స్వగ్రామానికి చేరుకొని, చిత్రపటానికి నివాళులర్పించిన సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి. అనంతరం జన సైనికుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు.



## టీటీడీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన బిఆర్ నాయుడు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానములో అనేక సంస్కరణలకు చైర్మన్ బి ఆర్ నాయుడు శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. టీటీడీ చైర్మన్‌గా బిఆర్.నాయుడు ఏడాది పాలన పూర్తి చేసుకున్నందుకు ఆయనకు సంఘీభావంగా కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇంటి వద్ద పార్టీ నాయకులు బి ఆర్ నాయుడు చిత్రపటం కలిగిన ప్లకార్డులను ప్రదర్శించారు. భక్తులను శ్రీవారికి మరింత చెరువ చేసేందుకు అనేక సంస్కరణలు చేశారని, అన్నదాన ప్రసాదములో వడ ను అదనంగా చేర్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల శ్రీవారి కళ్యాణ మండపాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడంతో చేయడంతో పాటు కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో బిఆర్ నాయుడు చైర్మన్ గా మరెన్నో సంస్కరణలు చేపట్టి భక్తులకు మెరుగైన సేవలు అందేలా టీటీడీ పాలకమండలి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూర సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, టీడీపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టీడీపీ తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బంగారుపాలెం మండలం శుక్రవారం నవంబర్ 7 తేదీన జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ జన్నావుల సురేంద్ర, మాట్లాడుతూనాటికి వందేమాతరం గేయానికి 150 సంవత్సరములు కానున్నది. స్వాతంత్ర్య మంత్రంగా మారిన "వందేమాతరం" వందేమాతరం జాతీయ గీతం యొక్క 150వ జయంతిని 2025 నవంబర్ 7 నుండి ఒక సంవత్సరం పాటు జరుపుకోవాలని నిర్ణయిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం. ఇదే సంకల్పాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ కూడా గత నెల 'మన్ కీ బాత్'లో పునరుద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో పాటు సమాజంలోని ఇతర సంస్థలు కూడా వందేమాతరం యొక్క150వ జయంతిని జరుపుకుంటున్నాయి.దేశభక్తితో కూడిన సాంస్కృతిక విలువలను సమాజానికి తీసుకువెళ్లడానికి జరుగుతున్న ఈ ప్రయత్నం ప్రశంసనీయం. ?జూన్ 23, 1757న బెంగాల్‌లోని ప్లాసీ మైదానంలో నవాబ్ సిరాజ్-ఉద్-దౌలా మరియు లార్డ్ క్లైవ్‌ల మధ్య జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారి చేతిలో భారత్ ఓటమి చవిచూసింది. ఆ విధంగా భారతదేశంలో స్వాతంత్ర్య సూర్యుడు అస్తమించాడు.ఈ పరాజయం అనంతరం, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలు కూడా బ్రిటిష్ వారి వశమైపోయాయి. మనం వారికి బానిసలమైపోయాం. రష్యాకు చెందిన ప్రసిద్ధ తత్వవేత్త టాల్‌స్టాయ్ మన స్థితిని వర్ణిస్తూ, "ఒక వ్యాపార సంస్థ కేవలం 30 వేల మందిని తమలో కలుపుకోవడం ద్వారా, 20 కోట్ల జనాభా ఉన్న దేశాన్ని బానిసగా మార్చివేసింది" అని పేర్కొన్నాడు. పరాధీనంగా ఉన్న దేశ దుస్థితిని చూసి, భారతమాతను ఆ బానిసత్వం నుండి విముక్తి చేయాలనే ఆకాంక్ష సమాజంలో ఉవ్వెత్తున ఎగసింది. సమాజంలోని వివిధ వర్గాలలో స్వాతంత్ర్య శంఖారావం ప్రారంభమైంది. కాళీమాత భక్తులు మరియు గురు గోరఖ్‌నాథ్ సంప్రదాయానికి చెందిన సాధువులు ఊరూరా పర్యటిస్తూ "అలఖ్ నిరంజన్" అనే నినాదంతో ప్రజలలో స్వాతంత్ర్య చైతన్యాన్ని మేల్కొలిపారు సంతాల్ తెగలో జన్మించిన సిద్ధూ-కానూ అనబడే ఇద్దరు అన్నదమ్ములు 1885లో 10 వేల మంది సంతాల్ ప్రజలతో కలిసి "అపనీ భూమి అప్నాయేంగే అపనీ సర్కార్ బనాయేంగే"(మా భూమిని మేము తీసుకుంటాము,మా ప్రభుత్వాన్ని ప్రభావాన్ని తగ్గించడం మరియు హిందూ-ముస్లింల మధ్య విభజన సృష్టించడం ఈ వంగ-భంగ పథకం యొక్క ఉద్దేశాలు.విభజనకు ముందే, దూరదృష్టి గల నాయకులు ఆగస్టు 7, 1905న కలకత్తా టౌన్ హాల్‌లో ఒక సభను ఏర్పాటు చేసారు. ఆ సభకు హాజరైన ప్రతి ఒక్క వ్యక్తి ఒక్క "వందేమాతరం" అనే పదాలను మాత్రమే నినదించారు. అక్టోబర్ 16న నిర్వహించిన జాతీయ బ్లాక్ డే సందర్భంగా, ఆనంద్ మోహన్ బసు మరియు సురేంద్ర నాథ్ బెనర్జీ నాయకత్వంలో, కలకత్తాలోని సెంట్రల్ మైదాన్‌లో 50,000 మంది ప్రజలు 3.5 కిలోమీటర్ల మేర వందేమాతరం అని నినదిస్తూ, చెప్పులు లేకుండా నడిచారు. మన్మథ్ నాథ్ మిత్రా నాయకత్వంలో "వందేమాతరం సంప్రదాయం" ఏర్పడింది. ఆంగ్లేయులు విధించిన శిక్షకు నిరసనగా, ఒక యువకుడు 500 సార్లు వందేమాతరం అని వ్రాసాడు. విప్లవకారులు కొరడా దెబ్బలు తింటూ కూడా వందేమాతరం అని పలికారు. ఇలాంటి ఎన్నో సంఘటనల కారణంగా ఆంగ్లేయులు వందేమాతరం నినాదంపైనే నిషేధం విధించారు.

అప్పట్లో వందేమాతరం కేవలం దేశప్రజలకి మాత్రమే కాకుండా, విదేశాలలో ఉంటూనే స్వాతంత్ర్య సాధన సంకల్పంతో పనిచేసే విప్లవకారులకు కూడా మంత్రంగా మారింది. ఏప్రిల్ 14, 1906న అస్సాంలో బిహు ఉత్సవంలో వేలాది మంది తమ ఛాతీపై వందేమాతరం బ్యాడ్జ్ ధరించి వచ్చారు. డిసెంబర్ 22, 1908న లండన్‌లోని ఇండియా హౌస్‌లో గురు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా వందేమాతరం ఆలపించబడింది. ఆగస్టు 22, 1907న, స్టట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సామ్యవాదుల సదస్సులో, మేడమ్ కామా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కెనడా-అమెరికాలో ఉన్న విప్లవకారులు కలుసుకున్నప్పుడు ఇతర సంబోధనలు కాకుండా వందేమాతరం అని మాత్రమే పలకడం ప్రారంభించారు. సోదరి నివేదిత రూపొందించిన జెండాపై వందేమాతరం ముద్రించబడింది. 'వందేమాతరం' వార్తాపత్రికను ప్రచురించినందుకు మహర్షి అరబిందోను ఆంగ్లేయులు శిక్షించారు. మహాకవి సుబ్రమణ్య భారతి తమిళ భాషలోకి, మహాత్మా గాంధీ గుజరాతీలోకి వందేమాతర గీతాన్ని అనువదించగా, తెలుగు, రోజులో స్వదేశీ ప్రచారం కోసం ప్రజల నుంచి 70,000 రూపాయలు విరాళంగా వచ్చింది. స్వదేశీ సంకల్పం తీసుకునే సమయంలో, మహిళలు పెళ్లి సమయంలో మగ్గంపై నేసిన బెంగాలీ చీర మరియు చేతికి గాజుతో చేసిన గాజులు కాకుండా, శంఖంతో చేసిన స్వదేశీ గాజులనే ధరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆంగ్లేయులు తయారు చేసిన వస్తువులకు వ్యతిరేకంగా భారతదేశంలో స్వదేశీ కంపెనీలు పుట్టుకురావడం ప్రారంభించాయి, ఉదాహరణకు, తూత్తుకుడి (తమిళనాడు) లో ఉన్నటువంటి స్వదేశీ నావిగేషన్ వంటి అనేక కంపెనీలు ఆ కాలంలో జన్మించాయి.లోకమాన్య తిలక్ వందేమాతరం మరియు స్వదేశీకి మూల స్థంభంగా నిలిచారు. వీర సావర్కర్ వందేమాతరం అంటూ విదేశీ వస్తువులను కాల్చడం ద్వారా హెూలీ దహనాన్ని గుర్తుచేసారు. లాలా లజపత్ రాయ్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వందేమాతరం అని నినదిస్తూ వారి లాఠీ దెబ్బలను భరించారు.దానితో వందేమాతరం గీతం ఆనందమఠం నుండి వెలువడి,దేశం మొత్తానికి స్వాతంత్ర్యకాంక్షతో పాటు స్వదేశీ మంత్రంగా మారింది. ఆంగ్లేయుల కుట్రలు కూడా ఒక్కొక్కటే వెలుగుచూడడం మొదలైంది.దేశభక్తులకు ప్రేరణగా నిలిచిన ఈ మంత్రంలో కొందరికి విగ్రహారాధన కనిపించడం మొదలైంది. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో, అప్పటి అధ్యక్షుడు మహ్మద్ అలీ,ఇస్లాంలో విగ్రహారాధన మరియు సంగీతం ఆమోదయోగ్యం కాదని చెప్తూ వందేమాతరం గానాన్ని వ్యతిరేకించారు.అయితే, బద్రుద్దీన్ తయ్యబ్, మహ్మద్ రహీమతుల్లా సయాని, నవాబ్ సయ్యద్ మహ్మద్ బహదూర్, డాక్టర్ ఎం.ఎ. అన్సారీ వంటి ముస్లిం అధ్యక్షులు ఎప్పుడూ వందేమాతరాన్ని వ్యతిరేకించలేదు. 1915 నుండి నిరంతరం వందేమాతరాన్ని ఆలపిస్తూ వచ్చిన గొప్ప దేశభక్తుడైన విష్ణు దిగంబర్ పలుస్కర్, ఇది ఏ ఒక్క వ్యక్తి యొక్క స్వంత వేదిక కాదు, కాంగ్రెస్ వేదిక అని చెప్పి, వందేమాతరాన్ని సంపూర్ణంగా ఆలపించారు. ఈ వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ నాయకత్వం కొంచెం వెనక్కి తగ్గిందిబీ పూర్తి వందేమాతరం స్థానంలో మొదటి రెండు చరణాలు మాత్రమే ఆలపించడం ప్రారంభించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

# స్వాతంత్ర్య పోరాటంలో తారకమంత్రం "వందేమాతరం"

మేము ఏర్పాటు చేసుకుంటాము) అని నినదించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1857లో ఒక వ్యవస్థీకృత సాయుధ ఉద్యమం కూడా ప్రారంభమైంది. ఆరోజుల్లో సమాజంలో ప్రజ్వలించిన దేశభక్తి వాతావరణంలో, జూన్ 27, 1838న ఒక మహానుభావుడు జన్మించాడు,ఆయనే బంకించంద్ర చటోపాధ్యాయ. కుశాగ్రబుద్ధి కలిగిన బంకిమ్ బాబుకు దేవనాగరి, బెంగాలీ మరియు ఆంగ్ల భాషలలో గొప్ప పాండిత్యం ఉండేది. ఆయన జెస్సోర్ (ప్రస్తుతం బంగ్లాదేశ్) లో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేసారు. ఆయన ఆంగ్లేయుల అకృత్యాలు మరియు హింసలను చూసి,సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని సంకల్పించి, అనేక వ్యాసాలు,నవలలు రచించారు.దేశప్రజలపై బ్రిటిష్ వారు చేస్తున్న దారుణాలు, భారతీయులను వారు పెడుతున్న ఇబ్బందులను సమాజం దృష్టికి తీసుకురావడానికి ఆయన ఎన్నో వ్యాసాలు, నవలలు రచించారు. వీటిలో శ్రీకృష్ణ చరిత్ర, దుర్గేష్ నందిని,రాజసింహ,చంద్రశేఖర్ వంటి కావ్యాలు ప్రఖ్యాతి గాంచాయి. ఆయన తన రచనలన్నింటి ద్వారా బ్రిటిష్ పరిపాలనలోని అన్యాయాలను సమాజం కళ్ళముందుకు తీసుకురావాలని ఎంతో కృషి చేసారు. ఆ నవలల్లో, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సన్యాసుల తిరుగుబాటు నేపథ్యంగా ప్రసిద్ధి చెందిన రచన "ఆనందమఠం" ఒకటి . ఈ నవలలోనే జాతీయ గీతం వందేమాతరం ఆవిర్భవించింది. భారతమాతను ప్రస్తుతిస్తూ సన్యాసులు పాడుకునే ఆనందమఠ్ నవలలో వర్ణించబడిన కథ, ప్రత్యేకించి ఈ గీతం కేంద్రంగా చేసుకున్న తిరుగుబాటు సంఘటనలు ముర్షిదాబాద్ మరియు నదియా జిల్లాల పరిధిలోని లాలా గోలా ప్రాంతంలో జరిగాయి. 1875 నవంబర్ 7న భారతీయ కాలగణన ప్రకారం, కార్తీక మాసం శుక్ల పక్ష నవమి నాడు వందేమాతరం గీతం రచింపబడింది. ఆరోజు అక్షయ నవమి కావడం వల్ల జగద్ధాత్రి పూజ కూడా జరుపుకుంటారు. 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం లో,గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఇది మల్హార్ రాగంలో స్వరపరచబడింది. 1896 తర్వాత, కాంగ్రెస్ సమావేశాలలో వందేమాతరం పాడడం ఒక సంప్రదాయంగా మారింది. బెంగాల్ నుండి ఉద్భవించిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని విభజించడానికి, అక్టోబర్ 16, 1905న ఆంగ్లేయులు వంగ-భంగ (బెంగాల్ విభజన) పథకాన్ని అమలు చేశారు. బెంగాల్ ప్రభావాన్ని తగ్గించడం, బెంగాలీ విప్లవకారుల

## - ఆ వందేమాతరం గీతానికి నేటికి "150 ఏళ్ళు" క్లుప్తంగా కొన్ని వివరాలు..



కన్నడ, మలయాళం మరియు ఉర్దూ వంటి ఇతర భాషలకు కూడా ఈ గీతం అనువదించబడింది.నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ పాఠశాల తనిఖీకి వచ్చిన ఆంగ్ల ఇన్‌స్పెక్టర్‌కు సంఘ్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ వందేమాతరంతో స్వాగతం పలికారు. ఈ కారణాలన్నింటి వల్ల వందేమాతరం స్వాతంత్ర్య పిపాసులకు మంత్రంగా మారింది. స్వాతంత్ర్యంతో పాటు, వందేమాతరం కూడా స్వదేశీ మంత్రంగా మారింది. వంగ-భంగ ప్రకటన రోజున జాతీయ బ్లాక్ డే సందర్భంగా, రవీంద్రనాథ్ ఠాగూర్ రాఖీలు కట్టి స్వదేశీ సంకల్పం చేయించారు. ఆ రోజు "విదేశీ వస్తుబహిష్కరణకు మరియు స్వదేశీ వినియోగానికి ప్రతిజ్ఞ చేసారు. విదేశీ వస్తువులను దహనం చేసే సమయంలో "ఓం వందేమాతరం రాష్ట్రాయ స్వాహా" అనే మంత్రాన్ని ఉచ్చరించారు. ఒక్క

వందేమాతర గీతంలో రెండు చరణాలు మాత్రమే పాడాలని, అంతేకాకుండా అవసరమైతే దానికి బదులుగా మరోక గీతాన్ని కూడా జాతీయగీతంగా పాడవచ్చు అని ఒక లేఖ ద్వారా తెలియజేశారు. ఆగస్టు 15, 1947న, శ్రీమతి సుచేతా కృపలాని వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ప్రసిద్ధ సంగీతకారుడు ఓంకారనాథ్ ఠాకూర్ ,సర్దార్ పటేల్ కోరిక మేరకు ఆల్ ఇండియా రేడియోలో పూర్తి వందేమాతరాన్ని ఆలపించారు.అప్పటి అధిష్టానం వివిధ రకాల హాస్యాస్పదమైన వాదనలు చేసి, వందేమాతరం స్థానంలో జనగణమనకు జాతీయ గీతం స్థానాన్ని ఇచ్చింది. దీని గురించి రాజర్షి పురుషోత్తం దాస్ టాండన్, "జాతీయగీతంగా "వందేమాతరాన్ని" తిరస్కరించిన కాంగ్రెస్‌ను నేను ఊహించను కూడా లేను". అని పేర్కొన్నారు. దేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జనవరి 24, 1950న వందేమాతరం మరియు జనగణమన రెండింటికీ జాతీయగీతం గౌరవాన్ని ఇచ్చి ధన్యులయ్యారు. .సమావేశం ముగింపులో అందరూ వందేమాతరం అని పలుకుతూ పరస్పరం అభినందించుకున్నారు. అక్టోబర్ 31, 2025న జరిగిన ఏక్తా పరేడ్‌లో, వివిధ వాయిద్యాల ద్వారా వందేమాతరం యొక్క సంగీత ప్రదర్శనలో ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరకడం కూడా మన చూసాం.సామ్రాజ్యవాదులు మన దేశంలో నాటిన విభజన బీజాల వలలో దార్శనికత లేని మన అప్పటి నాయకత్వం చిక్కుకున్నది.అవి నేడు వేర్పాటువాద వృక్షాలుగా మన ముందు నిలబడి ఉన్నాయి. 1947లో జరిగిన భారతదేశ విభజన భయనక వాతావరణాన్ని కూడా మనం చూశాం. అలా జరగకుండా ఉండాలంటే, మనం సాంస్కృతిక ఐక్యత ఆధారంగా ఏకం కావాల్సిన అవసరం ఉంది. అటువంటి సాంస్కృతిక ఐక్యతకు ప్రతిరూపం వందేమాతర గీతం.వందేమాతరం యొక్క 150వ జయంతి ఈ సంకల్పాన్ని నెరవేర్చడంలో సహాయపడుతుంది. నవంబర్ 7వ తేదీ యావద్భారతదేశం మొత్తం ఆనందం, ఉత్సాహం మరియు శ్రద్ధాభక్తులతో జాతీయ గీతం అయిన పూర్తి వందేమాతరాన్ని పాడుదాం.పూర్తి గీతాన్ని ప్రతి ఒక్కరం నేర్చుకుందాం.."వందేమాతరం - భారత్ మాతా కీ జయ్" అని జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ జెన్నావుల సురేంద్ర తెలిపారు,

**- బంగారుపాలెం, మేజర్‌న్యూస్**